VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia Canada UK USA New Zealand)
QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
+91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
//www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 4 సంచిక: 341, పేజీలు - 08

సోమవారం, మే 5, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

ఏకంగా 15 గంటల పాటు

## ప్రెస్ మీట్

- మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ విలేకరుల సమావేశం నిర్వహించిన దేశాధినేతగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్

2లో..

## దేశవ్యాప్తంగా ముగిసిన నీట్-2025 పరీక్ష

- పేపర్ టఫ్ గా వచ్చిందంటున్న విద్యార్థులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2025

2లో..



# ప్లీజ్.. అలా చేయొద్దు

- తెలంగాణ ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఈ ఒక్క కార్డు లేకుంటే ఏ పథకం అందదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకం వర్తించాలంటే, ఈ కార్డు ఉండాల్సిందే. అందుకే సామాన్య కుటుంబాలకు ఈ కార్డు ఒక వరం. అయితే ఇటీవల కొందరు చేస్తున్న తప్పిదాలకు రేషన్ కార్డులను కూడా రద్దు చేసే రోజులు వచ్చాయి. దీనితో ఆయా కుటుంబాలు సంక్షేమ పథకాలు దూరమేనని చెప్పవచ్చు. మరెందుకు ఆలస్యం ఆ తప్పిదం ఏమిటో తెలుసుకుందాం. మనం చేయకుండా జాగ్రత్త వహిద్దాం.

### - రేషన్ కార్డు ఉంటే చాలు..

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నూతన రేషన్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఒక్క నిర్ణయంతో దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. అయితే అర్హులైన అందరికీ మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే ఈ దశలోనే ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ మేలు చేకూర్చే మరో నిర్ణయం తీసుకుంది. ఉగాది నుండి సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తోంది.

ఈ నిర్ణయంపై యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సంపన్న కుటుంబాలకే పరిమితమైన సన్నబియ్యంను సామాన్య ప్రజలకు అందించడం గొప్ప నిర్ణయమని ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశంసించారు.

### సన్నబియ్యం సరే.. ఇదేంటి?

తెలంగాణలో రేషన్ బియ్యం అమ్మకం ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా స్పందించింది.

బియ్యం అమ్మకం నిర్ధారితమైతే, సంబంధిత కుటుంబానికి రేషన్ కార్డు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

ప్రజలకు నిత్యావసరంగా ఇచ్చే సబ్సిడీ బియ్యాన్ని మార్కెట్లో అక్రమంగా విక్రయిస్తే ఎంత ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నది ప్రభుత్వం మరోసారి స్పష్టంచేసింది.

### - ఇతరుల పేర్లపై కార్డులు, బ్లాక్ మార్కెట్ కు బియ్యం

ఇటీవల ఇంటెలిజెన్స్ శాఖ నివేదికల ప్రకారం, కొన్ని మండలాల్లో నకిలీ రేషన్ కార్డులు, ఇతరుల పేర్లపై బియ్యం తీసుకొని మార్కెట్లో అమ్ముతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని చోట్ల అయితే కార్డుదారులే ప్రభుత్వ బియ్యం అమ్మి ప్రైవేట్ బ్రాండెడ్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమేనని అధికారులు చెబుతున్నారు. ఇటీవల మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం ఆచలాపూర్ లో 11 రేషన్ కార్డులను అధికారులు రద్దు చేశారు. ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని కేజీ రూ. 16 ల చొప్పున విక్రయించినట్లు గుర్తించి చర్యలు తీసుకున్నారు.

### - రేషన్ కార్డు రద్దయితే..

అక్రమంగా సన్నబియ్యాన్ని విక్రయిస్తే కార్డు రద్దు కావడం ఖాయం. అందుకే కార్డు రద్దు వరకు లబ్దిదారులు తీసుకు వెల్లవద్దన్నది ప్రభుత్వ వాదన. కార్డు ఒక్కసారి రద్దయితే సామాన్య కుటుంబాలకు జరిగే నష్టం ఊహకు అందదు. ఏ ప్రభుత్వ పథకం వర్తించదు.

అప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే లబ్దికి మనం దూరం కావడమే. అందుకే ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూడాల్సిన భాద్యత రేషన్ కార్డుదారులపై ఉంది. మరి మీ పరిధిలో ఎవరైనా రేషన్ ను అక్రమంగా విక్రయిస్తుంటే, వెంటనే అధికారులకు తెలియజేయండి. అలాగే కార్డు రద్దుపై అవగాహన కల్పించండి.

# సర్వం సిద్ధం

## - ఒక్క మాట కోసం ఎదురుచూపు

- ప్రధాని మోదీతో వాయుసేన చీఫ్ భేటీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదుల కిరాతక దాడి తరువాత అనూహ్య పరిణామలు ఏర్పడుతున్నాయి. ఈ దాడికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం పలు నిర్ణయాలను తీసుకుంది. ఈ మారణహోమానికి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే కారణం కావడం వల్ల ఆ దేశంపై కఠిన ఆంక్షలకు దిగింది. ఫలితంగా రెండ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. రెండు దేశాలు కూడా కాలు దువ్వుకుంటోన్నాయి. యుద్ధ సన్నాహాలు సైతం చేపట్టాయి. త్రివిధ దళాలు పూర్తిగా యాక్టివేట్ అయ్యాయి. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నాయి.

ఈ పరిస్థితు మధ్య వైమానిక దళం చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం అయ్యారు. దేశ రాజధానిలో గల ప్రధాని అధికారిక నివాసం నంబర్ 7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఈ భేటీ ఏర్పాటైంది. దాదాపుగా గంటకు పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా పలు అంశాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చాయి. వైమానికంతో పాటు త్రివిధ దళాధిపతులతో మోదీ అత్యున్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించడం ఈ వారం రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కిందటి నెల 29వ తేదీన

2లో..

# ఆపరేషన్ కాగర్ ఆగదు

- నక్సల్స్‌తో మాటల్లేవు.. మాట్లాడుకోవడాల్లేవ్

- మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టీకరణ
- తుపాకీ వీడితేనే మావోలతో చర్చలు సాధ్యమంటున్న తేల్చిచెప్పిన కేంద్రం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం ఎన్‌కౌంటర్, కాల్పులపై వెనక్కి తగ్గి మావోయిస్టులపై చర్చలు జరపాలని.. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా పలు పార్టీలు ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు కొన్ని పార్టీల నేతలు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేఖలు సైతం రాశారు. ఆపరేషన్ కగార్ ఆపేదే లేదని, మావోయిస్టులతో మాటల్లేవ్ మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

2లో..



## కుంభకోణాల కోసం రైతులను ఉపయోగించుకున్నారు

- జగన్ పై మంత్రి నాదెండ్ల ఫైర్



అమరావతి (ప్రశ్న న్యూస్) గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వేలాది మంది కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడితే, నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం కన్నెత్తి కూడా చూడలేదని, రైతాంగ సంక్షోభాన్ని పూర్తిగా విస్మరించారని

2లో..



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు కష్టాలు మొదలవుతాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావస్తుండటంతో ఇక జగన్ ను అన్ని రకాలుగా అష్టదిగ్భంధనం చేసే పనిలో ఉన్నారు. ఎటూ కదలకుండా కేసులు జగన్

# అష్ట దిగ్భంధనం

- జగన్ కు కష్టాలు మొదలవుతున్నాయా.?

ను చుట్టుముట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. టీడీపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో జగన్ అరెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. తమ అధినేత చంద్రబాబును నాడు స్కిల్ డెవెలెప్ మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ చేసి యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచిన ఘటనను నేటికీ మరిచిపోలేకపోతున్నారు. చిన్నా చితాకా నాయకులను అరెస్ట్ చేసినప్పటికీ, వివిధ కేసులను నమోదు చేసినప్పటికీ వారు శాంతించడం లేదు.

### పెద్ద చేపను పట్టుకోవాలంటూ..

అసలు పెద్ద చేపను పట్టుకోవాలంటూ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు ఫైర్ అవుతున్నారు. దీంతో ఒక్కొక్క కేసు కూడా జగన్ మెడకు చుట్టుకునే అవకాశాలున్నాయి. మద్యం స్కామ్ కేసులో కీలక నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు జగన్ పై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన రాజ్ కసిరెడ్డి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు కస్టడీలో ఆయన చెప్పిన విషయాలతో జగన్ పై కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఆషామాషీగా కాకుండా పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేయాలని పై నుంచి ఆదేశాలు ఉండటంతో అన్నీ ఆధారాలను తీసుకున్న

2లో..

## పాక్‌కు జల సంక్షోభం

- చినాబ్ నది నీటి ప్రవాహాన్ని ఆపేసిన ఇండియా

2లో..






# డ్వాక్రా మహిళలకు శుభవార్త

- మహిళల కోసం యాప్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రజా పాలన అందిస్తోంది. ప్రభుత్వ సేవలు ప్రజలందరికీ సులువుగా అందుబాటులో ఉండేలా వాట్సాప్ గవర్నెన్స్‌ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా వందల ప్రభుత్వ సర్వీసులు ప్రజల అర చేతుల్లోకి వచ్చి చేరాయి. దాంతో ప్రజలు ఇంట్లో నుంచే ప్రభుత్వ సర్వీసులు సులభంగా పొందవచ్చు. ఈ క్రమంలో తాజాగా ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు శుభవార్త చెప్పింది. వారు ఇకపై ఇంటి వద్ద నుంచే డ్వాక్రా రుణాలు, పొదుపు చెల్లించిలే.. వారి కోసం ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

### - డ్వాక్రా మహిళల కోసం యాప్..

డ్వాక్రా రుణ వాయిదాల చెల్లింపు కోసం మహిళలు ప్రతీ నెల బ్యాంకులకు వెళ్తుంటారు. అక్కడకు వెళ్లి గంటల తరబడి క్యూలైన్లో నిలబడి అవస్థలు పడుతుంటారు. ఈక్రమంలో ఏపీ ప్రభుత్వం ఈ సమస్యలను అధిగమించేందుకు, స్వయం సహాయక సంఘాల రుణ చెల్లింపు సులభం చేసేలా వారి కోసం ఓ యాప్ తీసుకొచ్చే ఆలోచనలో ఉంది. ఈ కొత్త మొబైల్ యాప్‌తో స్వయం సహాయక సంఘాల సభ్యులు చాలా సులభంగా, పారదర్శకతతో రుణాల చెల్లింపులను సులభతరం చేసే అవకాశం ఉంది. డ్వాక్రా రుణాల చెల్లింపు కోసం గ్రూప్ తరపున ప్రతి నెలా ఒకరు డబ్బులు

2లో..

## ఇప్పడిదాకా ఓ లెక్క..

# ఇక నుండి మరో లెక్క

- హైడ్రా రంగనాథ్ కీలక కామెంట్స్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కాగా ప్రభుత్వ భూములు, చెరువులు, పేదల ఇళ్ల స్థలాలు, పార్కులు, రహదారులను ఆక్రమించే వారిపై ఇకపై కఠిన చర్యలు తీసుకోనేందుకు సిద్ధమైంది. ఇసుక అక్రమ రవాణా, చెరువులు, బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నేరుగా జైలుకు పంపడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే, ఈ నెల 8న బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయం పక్కనే ఒక ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనుంది. ఆక్రమణల కూల్చివేతలో ఇప్పటికే దూకుడుగా వ్యవహరిస్తున్న హైడ్రా, ఇకపై ఆక్రమణదారులను జైలుకు



పంపేందుకు కూడా వెనుకాడబోదని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ స్పష్టం చేశారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ యొక్క విధివిధానాలను వివరించారు. హైడ్రా ఇప్పటికే వందల ఎకరాల ప్రభుత్వ భూములను, అనేక చెరువులు, పార్కులు, నాలాలను ఆక్రమణదారుల

2లో..

## సమ్మెతో ఇబ్బందికర పరిస్థితులు తేవొద్దు

- ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధమన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని ఆర్టీసీ కార్మిక సంఘాలు సమ్మెకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆర్టీసీ ఎండీకి సమ్మె నోటీసులు కూడా ఇచ్చారు. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు వెళ్తామని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చలకు మంత్రి పొన్నం ప్రభాకర్ తాజా ప్రకటన చేశారు. ఆదివారం హుస్నాబాద్ లో పర్యటించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ



2లో..

## తెలంగాణలో మారనున్న ఆరు కులాల పేర్లు.?

- తిట్టు పదాలుగా వాడుతున్నారని నిర్ణయం - త్వరలోనే కొత్త పేర్లు అధికారిక ప్రకటన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కొన్ని కులాల పేర్లను తిట్టు పదాలుగా వాడుతున్నారు. రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో, సినిమాల్లో అభ్యంతరకరరీతిలో ఉపయోగిస్తున్నారు. దీనిపై ఆయా కులాల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కులాలను అవమానిస్తున్నారని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడుతున్నారు. చులకన భావంతో తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లు మార్చాలని కోరుతూ కొన్ని కులాల ప్రతినిధులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ మేరకు వారు బీసీ కమిషన్‌కు విజ్ఞప్తులు కూడా చేశారు. ఈ నేపథ్యంలో బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు

2లో..

## విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించరా.?

- పరీక్షల ఆలస్యంపై హరీశ్‌రావు ఆవేదన
- పరీక్షల జాప్యంతో విద్యార్థులకు అర్హత నష్టం జరుగుతోందని ఆందోళన
- ప్రభుత్వ వైఖరి విద్యార్థులకు శాపంగా మారిందని విమర్శ

2లో..



## ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్

ముయిజ్జు సరికొత్త రికార్డు సృష్టించారు. శనివారం జరిగిన ఈ మారథాన్ సమావేశం దాదాపు 15 గంటల పాటు నిర్విరామంగా కొనసాగింది. ఈ అరుదైన ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన నిలిచారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం, మధ్యలో ప్రార్థనల కోసం స్వల్ప విరామాలు మినహా ఏకధాటిగా సాగిందని అధ్యక్ష కార్యాలయ వర్గాలు తెలిపాయి. మొత్తం 14 గంటల 54 నిమిషాల పాటు అధ్యక్షుడు ముయిజ్జు విలేకరులతో మాట్లాడారని వారు పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలో ఎక్కువ భాగం అధ్యక్షుడు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారని అధికారిక వర్గాలు వివరించాయి. ఈ మారథాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌తో, గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ పేరిట ఉన్న రికార్డును ముయిజ్జు అధిగమించినట్లు మాల్దీవుల అధ్యక్ష కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. 2019 అక్టోబర్‌లో జెలెన్స్కీ ఏకంగా 14 గంటల పాటు విలేకరులతో సమావేశమై అప్పటి ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఇప్పుడు ముయిజ్జు ఆ రికార్డును తిరగరాశారు. మాల్దీవుల అధ్యక్షులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించడం ఇదే మొదటిసారి కాదు. 2009లో అప్పటి అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్, గ్లోబల్ వార్మింగ్ వల్ల సముద్ర మట్టాలు పెరిగి తమ దేశానికి పొంచి ఉన్న ముప్పును ప్రపంచానికి తెలియజేసేందుకు హిందూ మహాసముద్రం అడుగున మంత్రివర్గ సమావేశం నిర్వహించి సంచలనం సృష్టించారు. తాజాగా ముయిజ్జు సుదీర్ఘ ప్రెస్ మీట్‌తో మరోసారి మాల్దీవులు వార్తల్లో నిలిచాయి.

## దేశవ్యాప్తంగా ముగిసిన నీట్-2025 పరీక్ష

దేశవ్యాప్తంగా విజయవంతంగా ముగిసింది. జాతీయ పరీక్షల మండలి (ఎన్టీఏ) ఈ పరీక్షను భారత్‌లోని 548 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5,453 కేంద్రాల్లో పకడ్బందీగా నిర్వహించింది. ఈ ఏడాది సుమారు 20.8 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు ఎన్టీఏ వర్గాలు వెల్లడించాయి. పరీక్షను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్టీఏ ఈసారి సమగ్ర విధానాన్ని అనుసరించింది. కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కేంద్రీకృత కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, రక్షణ, హోం శాఖ, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖలకు చెందిన అధికారులు ఈ కంట్రోల్ రూమ్ నుంచి క్షేత్రస్థాయిలో పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించారు. నిర్వహణా సంసిద్ధతను పరీక్షించేందుకు మే 3న అన్ని కేంద్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. మొబైల్ సిగ్నల్ జ్యామర్ల పనితీరు, బయోమెట్రిక్ హాజరు నమోదు, తనిఖీల కోసం అవసరమైన సిబ్బంది లభ్యత వంటి అంశాలను ఈ డ్రిల్స్‌లో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లాజిస్టిక్స్, భద్రతా పరమైన అంశాలను సులభతరం చేసేందుకు చాలా వరకు కేంద్రాలను ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థల్లోనే ఏర్పాటు చేశారు. వేసవి కాలం, మధ్యాహ్నం పూట పరీక్ష కావడంతో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స, మొబైల్ టాయిలెట్ల వంటి కనీస వసతులను అధికారులు కల్పించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అంబులెన్స్ సేవలను కూడా సిద్ధంగా ఉంచారు. పరీక్షకు సంబంధించి తప్పుడు సమాచారం, మోసపూరిత ప్రచారాలను అరికట్టేందుకు ఎన్టీఏ ఏప్రిల్ 26న 'సందేహాస్పద ఫిర్యాదుల రిపోర్టింగ్ పోర్టల్'ను ప్రారంభించింది. దీని ద్వారా సుమారు 2,300 ఫిర్యాదులు అందాయని, వీటి ఆధారంగా తప్పుడు ప్రశ్నపత్రాల లీక్ వార్తలను ప్రచారం చేస్తున్న 106 టెలిగ్రామ్, 16 ఇన్‌స్టాగ్రామ్ ఛానెళ్లను గుర్తించినట్లు ఎన్టీఏ తెలిపింది. తదుపరి చర్యల కోసం ఈ వివరాలను ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ కు నివేదించారు. పరీక్షకు ముందు కేంద్ర విద్యా శాఖ దేశవ్యాప్తంగా జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్లతో సమన్వయ సమావేశాలు నిర్వహించింది. బహుళ అంచెల తనిఖీలు, పరీక్షా సామగ్రి సురక్షిత రవాణా, పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అక్రమ మార్గాల నివారణ) చట్టం, 2024ను కఠినంగా అమలు చేయడం వంటి చర్యలను చేపట్టారు.

### పరీక్ష విశ్లేషణ, విద్యార్థుల స్పందన

ప్రాథమిక సమాచారం ప్రకారం, నీట్ యూజీ 2025 ప్రశ్నపత్రం మధ్యస్థం నుంచి కఠినంగా ఉందని తెలుస్తోంది. ఫిజిక్స్ విభాగం కఠినంగా ఉండగా, బయాలజీ విభాగం చాలా సులభంగా ఉందని, కెమిస్ట్రీ విభాగం కొంచెం కష్టంగా ఉందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రశ్నపత్రంలో అన్ని స్థాయిల ప్రశ్నలు సమతుల్యంగా ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. పూర్తి స్థాయి విశ్లేషణ త్వరలో వెలువడే అవకాశం ఉంది. పరీక్ష రాసిన రియా అనే విద్యార్థిని మాట్లాడుతూ, "ఈసారి ఫిజిక్స్ చాలా కష్టంగా అనిపించింది. బయాలజీ, కెమిస్ట్రీ పర్వాలేదు. మొత్తం మీద పేపర్ మధ్యస్థం నుంచి కఠినంగా ఉంది, కానీ చాలా లెంగ్తీగా అనిపించింది. నాకు 600 మార్కులకు పైగా వస్తాయని నమ్మకం ఉంది, కానీ ప్రభుత్వ కాలేజీలో సీటు రావడం కష్టమేమో, ప్రైవేట్ కాలేజీలో చేరాల్సి వస్తుందేమో" అని అన్నారు. జాహ్నవి అనే మరో విద్యార్థిని, "ఈసారి 5-6 ప్రశ్నలు ఒకే మాదిరిగా అనిపించాయి. ఇది నా మూడో ప్రయత్నం. ఫిజిక్స్ కష్టంగానే ఉంది, కానీ ఈ సంవత్సరం కటాఫ్ మార్కులు బాగానే ఉంటాయని నేను భావిస్తున్నాను" అని తెలిపారు.

## సర్వం సిద్ధం

ఇదే నంబర్ 7, లోక్ కల్యాణ్ మార్గ్ నివాసంలో జరిగిన భేటీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పాల్గొన్నారు.త్రివిధ దళాధిపతులు ఉపేంద్ర ద్వివేది (ఆర్మీ), అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి (నేవీ), అమర్ ప్రీత్ సింగ్ (వైమానిక దళం)తో ప్రధాని మోదీ పలు కీలక అంశాలపై చర్చించారు. యుద్ధానికి దిగాల్సి వస్తే ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయనే అంశం ఆరా తీసినట్లు చెబుతున్నారు. జమ్మూ కాశ్మీర్ వద్ద సరిహద్దు చొరబాట్లను నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు సాగించారు. పఠాన్ కోట్, హిండన్, యలహంక, అంబాలా, మహారాజపూర్, తేజ్‌పూర్ వంటి ఎయిర్ బేస్ వివరాల గురించి ఈ సందర్భంగా మోదీ వారిని అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఉగ్రవాదాన్ని అణిచివేయడమే తమ సంకల్పమని మోదీ తేల్చి చెప్పినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సాయుధ దళాల సామర్థ్యాలపై ఆయన పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నాయి. నిర్ణయాలను తీసుకోవడంలో త్రివిధ దళాధిపతులకు మోదీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, అది ఎలాంటిదైనా ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం ఉంటుందనే విషయాన్ని స్పష్టం చేశారని వివరించాయి.

## ఆపరేషన్ కాగర్ ఆగదు

కరీంనగర్ లోని కొత్తపల్లిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం నాడు హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలో బండి సంజయ్ మాట్లాడుతూ మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టన పెట్టుకున్నోళ్లతో ఎలాంటి చర్చలు ఉండవు. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ ప్రభుత్వం. గతంలో మందుపాతరలు పెట్టి కాంగ్రెస్, బీజేపీ, టీడీపీసహా ఎంతో మంది నేతలను చంపినోళ్లు నక్సల్స్ కాదా.

### ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ

అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు. వాళ్లు తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరంగా ఉంది. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ సర్కార్ చేపట్టనున్న కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో తెలంగాణలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కనుక కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు.

### కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ప్రజలు నమ్మడం లేదు

6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలంటూ పోటీ పడుతున్నాయి. కానీ నక్సల్స్ తో మాటల్లేవ్ మాట్లాడుకోవడాల్లేవ్' అని బండి సంజయ్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అన్ని రంగాల్లో న్యాయం జరిగేలా చూసేందుకు కేంద్రం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## మెదక్ జిల్లాలో విషాదం..
## వరికోత యంత్రం ఢీకొని బాలుడి మృతి

మెదక్ : మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్‌లో విషాదం నెలకొంది. ఇంటి ముందు ఆడుకుంటున్న ఓ బాలుడిని వరికోత యంత్రం ఢీకొట్టింది. దీంతో నాలుగేండ్ల బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇబ్రహీంపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కుంభకోణాల కోసం రైతులను ఉపయోగించుకున్నారు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం కాకినాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ పాలనలో రైతులు, ముఖ్యంగా కౌలు రైతులు అనుభవించిన క్షోభ వర్ణనాతీతమని అన్నారు. పైగా, గత ప్రభుత్వం రైతుల పేరుతో కుంభకోణాలు చేసిందని మండిపడ్డారు. కుంభకోణాల కోసం రైతులను ఉపయోగించుకున్నారని విమర్శించారు. "జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో వేలాది మంది కౌలు రైతులు ప్రాణాలు తీసుకున్నారు. అప్పుల బాధలు భరించలేక, పంట నష్టాలతో కుంగిపోయి వారు తనువు చాలిస్తుంటే, అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. వారి కుటుంబాలను ఆదుకోవాలన్న సోయి కూడా వారికి లేకపోయింది" అని మంత్రి మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యలపై జగన్‌కు కనీస అవగాహన లేదని, అందుకే వారి కష్టాలను పట్టించుకోలేదని విమర్శించారు.
సొంత నియోజకవర్గమైన పులివెందులలో ఆత్మహత్య చేసుకున్న 20 మంది కౌలు రైతుల కుటుంబాలకు పరిహారం అందించడంలో కూడా జగన్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి గుర్తుచేశారు. "ధరల స్థిరీకరణ నిధి అంటూ గొప్పలు చెప్పారు కానీ, ఐదేళ్లలో దాని నుంచి రూ.50 కోట్లు కూడా రైతుల కోసం ఖర్చు చేయలేని దుస్థితి నెలకొంది. ఇది రైతుల పట్ల జగన్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన రూ.1,674 కోట్లను తక్షణమే విడుదల చేశామని గుర్తుచేశారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా తేమ శాతంతో సంబంధం లేకుండా (24 శాతం వరకు) కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. గత ఏడాదితో పోలిస్తే ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా సేకరించామని, రైతులకు చెల్లింపులు కూడా వేగవంతం చేశామని వివరించారు. జగన్ కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, ఆయన హయాంలో జరిగిన రైతుల ఆత్మహత్యలు, వారి కుటుంబాల కన్నీళ్లు ఆయనకు కనబడలేదా అని మంత్రి మనోహర్ ప్రశ్నించారు. కౌలు రైతుల ఆత్మహత్యల పాపం జగన్ ప్రభుత్వానిదేనని, ప్రస్తుత ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే పంతం నానాజీ, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అష్ట దిగ్భంధనం

తర్వాత కేసు నమోదు చేసే అవకాశముంది.

**వరస కేసులతో..**

మరొకవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక దందాపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇసుకతో పాటు పక్కా ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను కూడా బయటకు తీస్తున్నారు. ఇక విశాఖపట్నంలో పలు చోట్ల భూకబ్జాలకు పాల్పడిన విషయాలపై కూడా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయి. వీటన్నింటికీ సూత్రధారి జగన్ అని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. జగన్ ను అరెస్ట్ చేయాలంటే ఒక్క కేసుతో సరిపెట్టడం కంటే వరస కేసులు నమోదు చేస్తూ జైలులో నుంచి బయటకు రానివ్వకుండా చేయాలన్న ఆలోచనలో ఉండి అన్ని కేసులను కూలంకషంగా శోధించి అందుకు సంబంధించిన ఆధారాలను పకడ్బందీగా సేకరిస్తున్న పోలీసులు త్వరలోనే కేసు నమోదు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది.

### అందుకే ఇన్ ఛార్జుల సమావేశంలో..

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వేచి ఉన్న పోలీసులు ఇప్పుడు కేసుల విషయంలో మరింత వేగం పెంచారు. లిక్కర్ స్కామ్ తో పాటు శాండ్ స్కామ్, బియ్యం అక్రమ రవాణా, భూ కబ్జాలు ఇలా అన్ని వైపుల నుంచి కార్నర్ చేసేలా నరుక్కుంటూ వస్తున్నారు. జగన్ కు కూడా ఈ సంకేతాలు అందడంతోనే ఇటీవల జరిగిన జిల్లా ఇన్ ఛార్జి సమావేశాల్లో ఫ్రీ హ్యాండ్ ఇచ్చారంటున్నారు. వారి ముందు క్యాలెండర్ కూడా పెట్టారంటున్నారు. బూత్ లెవెల్ లో నియామకాలు చేపట్టేందుకు కూడా డెడ్ లైన్ పెట్టారని, తాను బయట ఉండే అవకాశంలేదని తెలుసుకుని జగన్ ఈ రకమైన డెసిషన్ తీసుకున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## పాక్‌కు జల సంక్షోభం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. అమాయకులైన పర్యాటకుల మీద ఉగ్రవాదులు చేసిన దాడిని ప్రపంచదేశాలన్ని ఖండించాయి. ఇక భారత్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా చర్యలు ప్రారంభించింది. టెర్రరిజాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించే దిశగా చర్యలు తీసుకుంటుంది. దానిలో భాగంగా ఉగ్రవాదులకు అడ్డగా మారిన పాకిస్థాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది ఇండియా. దీనిలో భాగంగా సింధుజలాల ఒప్పందాన్ని రద్దు చేయడమే కాక ఆ దేశ పౌరుల వీసాల రద్దు చేసి వారిని ఇండియా నుంచి వెనక్కి పంపించింది. దౌత్య సిబ్బందిని తగ్గించింది. అటారి సరిహద్దు మూసివేసింది. అలానే పాకిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా అకౌంట్లపై నిషేధం విధించింది. వ్యాపార ఆంక్షలు విధించడంతో పాటుగా దౌత్యపరంగా ప్రపంచ దేశాలు మద్దతు కూడగట్టి పాకిస్థాన్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది ఇండియా.
ఉగ్రదాడికి వ్యతిరేకంగా ఇండియా పాకిస్థాన్ మీద జల యుద్ధం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆ దేశంతో కుదుర్చుకున్న సింధు నది జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది.ఇక తాజాగా రెండో దశ చర్యలు ప్రారంభించింది. పాక్ వ్యవసాయరంగానికి మూలాధారమైన నదీజలాల ప్రవాహాలను మన దేశం నుంచి పొరుగు దేశం వెళ్లకుండా కట్టడి చేసే చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా అధికారులు చినాబ్ నదిపై ఉన్న బాగ్లిహార్ డ్యామ్ వద్ద నీటి ప్రవాహాన్ని కట్టడి చేసే పనులను వేగవంతం చేశారు. బాగ్లిహార్ డ్యామ్‌ని 2008లో చినాబ్ నదిపై నిర్మించారు. 900 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి నిమిత్తం దీన్ని కట్టారు. ఈ డ్యామ్ పొడవు దాదాపు 145 మీటర్లు. సింధు జలాల ఒప్పందం కింద పాకిస్థాన్‌కు అత్యధిక వాటా నీళ్లు లభించే నదుల్లో చినాబ్ కూడా ఒకటి. పాక్‌లోని పంజాబ్ పరిసర ప్రాంతాల్లో పంటలకు సాగునీరు ఈ నదీ ద్వారానే అందుతుంది. ఇప్పుడు ప్రభుత్వం ఈ నీటిని పాకిస్థాన్ వెళ్లకుండా అడ్డుకునే చర్యలు ప్రారంభించింది. అలానే జీలం నదీ జలాల విషయంలోనూ కేంద్రం చర్యలకు సిద్ధమవుతుంది. ఈ నదిపై ఉన్న కిషన్ గంగా డ్యామ్ నుంచి నీరు పాకిస్థాన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకునేందుకు ఇండియా సిద్ధమవుతుంది. ఇప్పటికే మన దేశం సింధు నీటి ఒప్పందాన్ని నిలిపివేయడంతో ఉక్కిరిబిక్కిరవుతున్న పాకిస్థాన్‌కు తాజా చర్యలు మరింత పిచ్చి లేపుతాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు అంటున్నారు నిపుణులు. ఇదిలా ఉండగా నియంత్రణ రేఖ వెంబడి పాక్ కవ్వింపు చర్యలు కొనసాగిస్తానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత నుంచి పాకిస్థాన్ నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విమరణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కాల్పులు జరుపుతూనే ఉంది. వరుసగా పదోరోజూ సరిహద్దు చెకోపోస్టుల సమీపంలో పాక్ రేంజర్లు కాల్పులు జరిపారు. నిన్న అర్ధరాత్రి సరిహద్దు రేఖ సమీపం కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరి, మెంధర్, నౌషెరా, సుం దుర్భని, అక్నూర్ సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులకు తెగబడగా ఇండియన్ ఆర్మీ ధీటుగా బదులిచ్చింది.

## డ్వాక్రా మహిళలకు శుభవార్త

వసూలు చేసి వాటిని బ్యాంకుల్లో జమ చేస్తుంటారు. ఒక వ్యక్తి పని మానుకుని.. రోజంతా దీని కోసమే కేటాయించాల్సి వస్తుంది. అలానే స్త్రీనిధి రుణాలకు సంబంధించి వసూలు చేసిన వాళ్లు బ్యాంకులో నగదు జమ చేయకపోవడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం రుణ చెల్లింపు ప్రక్రియను ఆన్ లైన్ చేయాలని భావించింది. దీనిలో భాగంగా డ్వాక్రా రుణ చెల్లింపు యాప్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ యాప్ అందుబాటులోకి వస్తే డ్వాక్రా సభ్యులు తమ రుణ వాయిదాల చెల్లింపు కోసం బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంటి నుంచే వాయిదాలు చెల్లించుకోవచ్చు. అంతేకాక యాప్ వినియోగం వల్ల డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించవచ్చు. నగదు బదిలీ మోసాలు తగ్గుతాయి. తక్షణ చెల్లింపుతో సభ్యుల సమయం ఆదా అవుతుంది. డ్వాక్రా మహిళలకు కూటమి సర్కార్ భారీ సంఖ్యలో రుణాలు ఇవ్వడంతో పాటుగా వాటితో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు చర్యలు కూడా తీసుకుంటుంది. వచ్చే ఏడాది మార్చి లోపు 89 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రూ.61,964 కోట్ల రుణాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే డ్వాక్రా మహిళలు కోరుకున్న రంగాల్లో వారికి శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళిక సిద్ధం చేసింది. అగ్రికల్చర్, ఫిషరీస్, హార్టికల్చర్, పశుసంపద, సెరీకల్చర్ ఇతర రంగాలకు సంబంధించి ప్రభుత్వం డ్వాక్రా రుణాలు మంజూరు చేయనుంది.

## ఇప్పడిదాకా ఓ లెక్క.. ఇక నుండి మరో లెక్క

నుంచి కాపాడిందని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ఆక్రమణలకు సంబంధించిన 50కి పైగా కేసులు వివిధ పోలీస్ స్టేషన్లలో విచారణ దశలో ఉన్నాయని హైడ్రా ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో ఈ కేసులన్నీ తక్షణమే హైడ్రాకు బదిలీ అవుతాయన్నారు. అంతేకాకుండా, కొత్తగా నమోదయ్యే ఆక్రమణల కేసులు కూడా ఇకపై వేగంగా పరిష్కరించనున్నట్లు రంగనాథ్ తెలిపారు. ఈ ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు వెనుక హైడ్రా రెండు ముఖ్యమైన లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు రంగనాథ్ వివరించారు. మొదటిది, ఆక్రమణ సమస్య యొక్క మూలాల్లోకి వెళ్లి, ముఖ్యంగా చెరువుల ఆక్రమణలను పూర్తిగా నివారించడం. రెండవది, నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అధికారులు, సిబ్బంది, ఆక్రమణదారులను పక్కా ఆధారాలతో గుర్తించి, చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడం, వారిని జైలుకు పంపడం. ప్రస్తుతానికి ఈ ప్రత్యేక పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ స్థాయి అధికారి నేతృత్వంలో ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 60 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించనున్నట్లు రంగనాథ్ తెలిపారు. భవిష్యత్తులో ఫిర్యాదుల సంఖ్య పెరిగితే, ఈ పోలీస్ స్టేషన్ల సంఖ్యను కూడా పెంచే అవకాశం ఉందన్నారు. ఆర్థిక నేరాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సైబర్ నేరాల్లో సీసీఎస్ పోలీసులు ఎలా ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తారో, అదే తరహాలో హైడ్రా పోలీసులు కూడా ఆక్రమణదారుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తారని తెలిపారు. నేరానికి సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకుని నిందితులను చట్ట ప్రకారం శిక్షిస్తారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువుల ఆక్రమణ అనేది సాధారణంగా నిర్మాణ వ్యర్థాలు డంపింగ్ చేయడంతో ప్రారంభమవుతుందని హైడ్రా కమిషనర్ తెలిపారు. సెల్లార్ తవ్వకాల్లో వచ్చే మట్టి, కూల్చిన భవనాల వ్యర్థాలు, ఇతర చెత్తతో చెరువులను పూడ్చి, వాటిపై అక్రమ నిర్మాణాలు చేపట్టి విక్రయించడం ఏళ్లుగా కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు అధికారులు ఫిర్యాదు చేస్తే స్థానిక పోలీసులు కేవలం వాహనాల డ్రైవర్లపై మాత్రమే నామమాత్రపు కేసులు నమోదు చేసేవారని కానీ, హైడ్రా ఇకపై ఈ సమస్య మూలాల్లోకి వెళ్తుందని పేర్కొన్నారు. హైడ్రా ప్రత్యేక పోలీస్ స్టేషన్ అందుబాటులోకి వస్తే, అక్రమ నిర్మాణ సంస్థలు, చెరువులను పూడ్చే వాహనాల యజమానులు, ప్రధాన ఆక్రమణదారులను వేర్వేరు కఠినమైన చట్టాల కింద అరెస్టు చేసి జైలుకు పంపిస్తారు. ఈ చర్యలతో ప్రభుత్వ భూములు, జలవనరుల ఆక్రమణకు ఇకపై గట్టిగా అడ్డుకట్ట పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించరా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు. పరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల చివరి సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పీజీసెట్, లాసెట్ వంటి ప్రవేశ పరీక్షలతో పాటు ఇతర పోటీ పరీక్షలు రాసేందుకు వారు అర్హత కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఇంత కీలకమైన విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పరీక్షలను సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం సుమారు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. సరైన సమయంలో డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని అభ్యర్థించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రభుత్వ పాలనా వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తెలంగాణలో మారనున్న ఆరు కులాల పేర్లు.?

జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై తెలంగాణ బీసీ కమిషన్ గతంలోనే ప్రజల నుండి అభ్యంతరాలు కోరింది. ఈ మేరకు ఒక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది. కొన్ని కులాల పేర్లను సమాజంలో చులకనగా ఉపయోగిస్తున్నారని వాటిని మార్చాలని బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో తేలింది. పలువురు తమ అభ్యర్థనలను బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపింది. పేరు మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా ఇతర పర్యాయపదాలు సూచించాలనుకున్నా తెలియజేయవచ్చని కమిషన్ కోరింది. దొమ్మర, పిచ్చగుంట్ల, తమ్మలి, రజక, బుడబుక్కల, కుమ్మర, చిప్పోళ్లు, వీరముష్టి కులాల మార్పు కోసం వినతులు వచ్చాయి. వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా కులాల పేర్ల మార్పునకు చర్యలు తీసుకునేందుకు బీసీ కమిషన్ సిద్ధమైంది. ఆరు కులాల పేర్లు మార్చేందుకు సిద్ధమైంది. దొమ్మర, పిచ్చిగుంట్ల, తమ్మాలి, బుడబుక్కల, ఆరె క్షత్రియ, వీరముష్టి కులాల పేర్లు మార్చనున్నారు. ఈ మేరకు బీసీ కమిషన్‌కు ప్రతిపాదన రాగా త్వరలోనే గెజిట్ నోఫిటికేషన్ విడుదల చేయనున్నారు. దొమ్మర కులస్తులు గాంద వంశీయగా, పిచ్చగుంట్ల స్థానంలో వంశరాజ్, తమ్మాలి కులంలో బ్రాహ్మణేతరులు, శూద్రులు పదాల తొలగింపు, బుడబుక్కల స్థానంలో శివ క్షత్రియ ఆరె క్షత్రియ స్థానంలో క్షత్రియ జోషి, వీరముష్టి స్థానంలో వీరభద్రీయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## సమ్మెతో ఇబ్బందికర పరిస్థితులు తేవొద్దు

కార్మికుల సమ్మె అంశంపై స్పందించారు. ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధమన్నారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యంపైనే ఆర్టీసీ నడుస్తోందని చెప్పారు. మే 5, 6 తేదీల్లో హైదరాబాద్ లోనే ఉంటానని ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. అధికారికంగా పిలవాల్సిన అవసరం లేదని ఎవరూ వచ్చిన మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ పాలనపై మంత్రి పొన్నం విమర్శలు గుప్పించారు. "గత పదేళ్లుగా ఆర్టీసీ నిర్వీర్యమైంది. సంస్థ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా ముందకెళ్తుంది. ఇబ్బందికర పరిస్థితులు తేవొద్దు. గత బీఆర్ఎస్ పాలనలో కొత్త బస్సు కొనుగోలు చేయలేదు. కొత్త ఉద్యోగాలు ఇచ్చింది కూడా లేదు. కానీ ఇవాళ లాభాల దిశగా ఉంది. పాత పీఎఫ్ తో పాటు సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నం జరుగుతోంది.కార్మికులు సమ్మెకు వెళ్లకపోవటం మంచిది. ప్రజా రవాణా వ్యవస్థ బాగుండాలనేది తమ ప్రభుత్వ ఉద్దేశ్యం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. మరోవైపు ఇది వరకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై స్పందించిన విషయం తెలిసిందే, సీఎంతో పాటుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి నేపథ్యంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు ఏ దిశగా ఆలోచన చేస్తుందన్నది ఉత్కంఠగా మారింది, ఈ నేపథ్యంలో సమ్మె బాట పడతారా లేదా చర్చలతో ముగింపు వేస్తారా అని రేపో మాపో తెలిసిపోతుంది.

## ప్రముఖ యోగా గురువు శివానంద స్వామి కన్నుమూత



ప్రముఖ యోగా గురువు, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి శివానంద కన్నుమూశారు. వారణాసి లోని తన నివాసంలో స్వామి తుదిశ్వాస విడిచినట్లు ఆయన సన్నిహితులు వెల్లడించారు. ప్రస్తుతం శివానంద స్వామి వయసు 128 సంవత్సరాలు. 1896 ఆగస్టు 8న అవిభక్త భారత్‌లోని సిల్హెత్ జిల్లాలో, నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. ప్రస్తుతం సిల్హెత్ జిల్లా బంగ్లాదేశ్‌లో ఉంది.శివానంద స్వామికి ఆరేళ్ల వయసులోనే ఆయన తల్లిదండ్రులు చనిపోయారు. దాంతో ఆయన పశ్చిమ బెంగాల్‌లోని ఓ ఆశ్రమంలో పెరిగారు. గురు ఓంకారానంద గోస్వామి ఆయనను పెంచి పెద్ద చేయడమేగాక, యోగా వంటి ఆధ్యాత్మిక విషయాలను బోధించారు. ఈ క్రమంలోనే తన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేసిన స్వామి శివానంద.. గత 50 ఏళ్లుగా పూరిలో 400-600 కుష్టు రోగులకు సేవచేశారు.యోగా రంగానికి ఆయన చేసిన కృషికిగాను 2022లో శివానంద అప్పటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. తెల్లటి ధోవతి, కుర్తా ధరించి.. కాళ్లకు చెప్పులు లేకుండా అత్యంత సామాన్యంగా వచ్చి ఆయన పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించడం అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించింది.

# రోజ్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే..

## ప్రతి రోజూ వాడేస్తారు..!



రోజ్ వాటర్‌లో ఎన్నో ఔషధ గుణాలు నిండివున్నాయి.. అందుకే దీనిని ఎక్కువగా చర్మ సంరక్షణకు ఉపయోగిస్తారు. కానీ, మీకు తెలుసా.. ఈ రోజ్ వాటర్ తాగితే కూడా అనేక అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. రోజు మనం రోజ్ వాటర్ తాగితే, శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో వివరంగా తెలుసుకుందాం.. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా

రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్



వాటర్ లో ఉండే

తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.

ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు





బలహీనపడుతుంది. మీరు కూడా మీ

క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. రోజ్ వాటర్ లో

శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను

దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి

## బాదం పప్పుతో ప్రేమను వ్యక్తపరచండి..! ఆరోగ్యాన్ని కాపాడండి..!



ఆరోగ్యానికి బాదం పప్పు కాలిఫోర్నియా బాదం పప్పు పెట్టెతో ఈ రుచికరమైన నట్స్ అవసర మైన పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి ఆరోగ్యకరమైన మార్గంగా ఉంటాయి.

### పోషకాలతో నిండిన బాదం

15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉండే కాలిఫోర్నియా బాదంలో సమృద్ధిగా విటమిన్ %జు%, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ సహజ వనరులు ఉంటాయి. నట్స్ రాజుగా పిలువబడే బాదం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు నిర్వహణకు కూడా సహాయపడుతుంది. అంతే కాక రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బాదం ఆరోగ్యకరమైన జీవన విధానంలో సరళమైన, శక్తివంతమైన సాధనంగా నిలుస్తుంది.

### బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ తన దినచర్యలో బాదం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ తెలిపారు. నాకు ప్రేమను చూపించడం అంటే నా ప్రియమైన వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం. నా కుటుంబం నేను కాలిఫోర్నియా బాదం వంటి సహజమైన ఆహారాలతో సమృద్ధిగా సమతుల్య ఆహారం తీసుకుంటాము. ఈ పోషక దట్టమైన నట్స్ చిన్నప్పటి నుండి నా ఆహారంలో ఒక భాగం. నా కుమార్తె కూడా వాటి నుండి ప్రయోజనం పొందేలా చూసుకుంటాను.

### మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్

మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సమాద్దార్ వాటి పోషక విలువను నొక్కి చెప్పారు. నేను ఎల్లప్పుడూ బాదం వంటి సహజమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చాలని భావిస్తాను. అవి డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ వంటివి జీవితంలో వ్యాధులను నిర్వహించడానికి సహాయపడతాయి. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల రక్తంలో చక్కెర ప్రభావాన్ని బాదం తగ్గిస్తుందని, అదేవిధంగా ఇన్సులిన్ స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

### ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా

ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా కూడా బాదంను రోజువారీ చిరుతిండిగా సమర్థిస్తున్నారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్నాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచి కండరాల నిర్వహణకు అవసరమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. ఇవి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఖచ్చితమైన చిరుతిండిగా తీసుకుంటే మంచిది.

### న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్

న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వాటి బహుముఖ ప్రజ్ఞను హైలైట్ చేస్తుంది. బాదం ఆరోగ్యానికి గొప్ప బహుమతి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, బరువు నిర్వహణను, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆహారం మన మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది కాబట్టి.. నేను ఎల్లప్పుడూ బాదంను సమతుల్య భోజన ప్రణాళికలో చేర్చాలని సిఫార్సు చేస్తాను.

### నటి శ్రియా శరణ్

నటి శ్రియా శరణ్ బాదం పట్ల తన ప్రేమను పంచుకుంది. బాదం మంచి ఆరోగ్యానికి చిహ్నం. ఇది నాకు చిరుతిండి. నేను ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్తాను. శక్తివంతంగా ఉండటానికి, నా బరువును నిర్వహించడానికి బాదంని తింటాను.

### చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్

చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ వాటి చర్మ సంరక్షణ ప్రయోజనాలను ఎత్తి చూపారు. బాదంలో విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. బాదంను రోజూ తీసుకోవటం వల్ల చర్మ ఆకృతి మెరుగుపరుతుంది. అదేవిధంగా %ఖు౦% నష్టం నుండి రక్షిస్తుంది.

### నటి వాణి భోజన్

దక్షిణ భారత నటి వాణి భోజన్ వేడుకలలో బాదంను ఖచ్చితంగా చేర్చుతానని చెప్పారు. నేను ఆరోగ్యకరమైన ట్రీట్‌లను తయారు చేయడం ద్వారా వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా చేయాలని నమ్ముతున్నాను. బాదం రుచికరమైనది, కరకరలాడేది, దాదాపు దేనితోనైనా బాగా కలిసిపోతుంది. నాకు ఇష్టమైన డెజర్ట్‌లలో ఒకటి చాక్లెట్, బాదం మిల్క్. ఇది రుచికరమైనది, పోషకమైనది కూడా.

ఆయుర్వేద నిపుణుడు మధుమిత కృష్ణన్ వాటి సంపూర్ణ ప్రయోజనాలను వివరిస్తూ ఇలా అన్నారు. ఆయుర్వేదం ఎల్లప్పుడూ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాదంను వాడాలని చెప్పింది. ఇవి చర్మపు మెరుపును పెంచుతాయి. జీవశక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి ఆలోచనాత్మకమైన బహుమతిగా నిలుస్తాయి. న్యూట్రిషనిస్ట్ డాక్టర్ రోహిణి పాటిల్ రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపారు. నేను ఎల్లప్పుడూ నా క్లయింట్‌లకు బాదం వంటి సహజమైన ఆహారాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచిస్తాను. ICMR-NIN డైటరీ మార్గదర్శకాలు కూడా మంచి ఆరోగ్యం కోసం పోషకమైన రోజువారీ చిరుతిండిగా బాదంను గుర్తించాయి. ఈ వాలెంటైన్స్ డేలో సాధారణ బహుమతులకు మించి.. కాలిఫోర్నియా బాదం యొక్క క్యూరేటెడ్ బాక్స్‌ను ఎంచుకోండి. వాటి సంతృప్తికరమైన కరకరలాడే, సమృద్ధిగా ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీ ప్రత్యేకమైన వారికి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి వాటిని అర్థవంతమైన మార్గంగా నిలుపుతాయి.

# పొద్దున్నే ఖాళీ కడుపుతో వీటిని తిన్నారో.. కైలాసానికి టికెట్ కన్ఫార్మ్ అయిపోద్ది!

ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు అంటున్నారు. ఎందుకంటే ఇవి శరీరానికి తీవ్రహాని కలిగిస్తాయి. సాధారణంగా ఉదయం నిద్ర లేవగానే చాలా మందికి టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఇది చాలా సాధారణం. కానీ వీటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలలో టానిన్లు, కెఫిన్ వంటి పదార్థాలు ఉంటాయి. అవి కడుపులో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతాయి. ఇది వాపు, అల్సర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తాయి. కొంతమందికి ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల వికారం, తలనొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇది టీ లేదా కాఫీ తాగే వారికే కాదు, కొంతమంది ఉదయం నిద్రలేవగానే స్వీట్లు వంటి నూనెతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉంటారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారాలు తినకూడదో? ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

### పరగడుపున స్వీట్లు తింటే ఏమవుతుంది?

సాధారణంగా చాక్లెట్, తీపి స్నాక్స్ ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది. ఈ రకమైన పదార్థాల వినియోగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దీనివల్ల ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రమాదకరం. అంతేకాకుండా, ఖాళీ కడుపుతో చక్కెర తీసుకోవడం వల్ల కూడా బరువు పెరుగుతారు.

### పెరుగు తినడానికి ఉత్తమ సమయం ఏది?

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఖాళీ కడుపుతో పెరుగు తినకూడదు. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. దీనివల్ల కడుపులో ఆమ్లాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కడుపులో మంటను కూడా కలిగిస్తుంది. భోజనం తర్వాత లేదా రాత్రి పడుకునే ముందు పెరుగు తీసుకోవడం మంచిది.సాధారణంగా, ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్స్ తీసుకోకూడదు. ఇవి కడుపులోని ఆమ్లంతో కలిసిపోయి కడుపు పొరను దెబ్బతీస్తాయి. దీనివల్ల అల్సర్లు, రక్తస్రావం వంటి సమస్యలు వస్తాయి. డాక్టర్ సూచించినట్లయితే కొన్ని ప్రత్యేక ట్యాబ్లెట్స్ మాత్రమే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. కానీ సాధారణంగా ఆహారం తిన్న తర్వాతే ట్యాబ్లెట్స్ తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినకూడదు అరటిపండ్లలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో అరటిపండ్లు తింటే, రక్తంలో మెగ్నీషియం స్థాయి అకస్మాత్తుగా పెరుగుతుంది. దీని వల్ల గుండె దెబ్బతింటుంది. ఉదయం కాకుండా మధ్యాహ్నం భోజనం తర్వాత లేదా సాయంత్రం వేళ అరటిపండ్లు తినడం మంచిది.

### ఖాళీ కడుపుతో టమోటాలు తినడం మంచిది కాదు

టమోటాలను ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో టానిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కడుపులో స్రవించే ఆమ్లంతో కలిసిపోయి నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, వంటల్లో వీటిని ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారం తినొద్దు ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారాలు తినడం వల్ల కడుపులో మంట, అల్సర్లు వస్తాయి. కారంగా ఉండే ఆహారాలలో ఉండే క్యాప్సైసిన్ కడుపు పొరను చికాకుపెడుతుంది. దీనివల్ల కడుపులో నొప్పి, మంట వస్తుంది.

### శీతల పానీయాలు తాగొద్దు

ఖాళీ కడుపుతో కూల్ డ్రింక్స్ తాగడం వల్ల కడుపులో గ్యాస్ సమస్యలు వస్తాయి. సాఫ్ట్ డ్రింక్స్ లో కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కడుపులో గ్యాస్ ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల కడుపులో



ఉబ్బరం, నొప్పి వస్తుంది.

ఈ కారణాలన్నింటి దృష్ట్యా ఉదయం వేళ ఆరోగ్యకరమైన ఆహారం

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే



'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్డ్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హిరోషిమాపై పడిన లిటిల్ బాయ్



సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్



బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది.




విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా

హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ



రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?

అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హిరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.



## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి

స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హిరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హిరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హిరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హిరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హిరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హిరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హిరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని



అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'

1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా



మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం

బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం



కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పి లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ

ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )

# షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శిగా సుధాకర్



నాచారం(ప్రశ్న న్యూస్) షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఉప్పల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నాచారం కు చెందిన సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్ లో జాతీయ నాయకుడు రాజు, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాస శేఖర్ లు సుధాకర్ కు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజక వర్గ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ., షెడ్యూల్ కులాల హక్కులకు నిరంతరం ఉద్యమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు రాంబాబు, భాస్కరరావు, నవీన్, సుమన్, సత్యనారాయణ, సందీప్ భూషణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన చిరుతల రామాయణం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రావణబ్రహ్మ పాత్ర
- రావణబ్రహ్మగా సావనపల్లి శ్రీనివాస్ నటనకు ప్రేక్షకుల ప్రశంసలు
- విధుల్లోనూ.... సాంస్కృతిక కార్యక్రమాలలో రాణిస్తున్న శ్రీనివాస్





వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం, చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో 1 మే నుండి 3 మే 2025 వరకు మూడు రోజుల పాటు ప్రదర్శించిన "చిరుతల రామాయణం" నాటకం అంగరంగ వైభవంగా ముగిసింది. అంతరించిపోతున్న జానపద కళలకు పునర్జీవానికి నిదర్శనంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కళాకారులు ఈ నాటకం ప్రదర్శించడం విశేషం. ఈ నాటకంలో బొడ్డు రాములు శ్రీరామునిగా, శ్రీనివాస్ సీతగా,ఎర్ర దేవరాజు ఆంజనేయుడిగా, అనంతరెడ్డి లక్ష్మణుడిగా, శంకర్ వాలిని, సూర్పణ పాత్రలను పోషించారు. కాగా, రావణబ్రహ్మ పాత్రలో ఆర్టీసీ ఉద్యోగి సావనపల్లి శ్రీనివాస్ నటన అందరినీ మంత్ర ముగ్ధుల్ని చేసింది. మూడు రోజుల పాటు రావణాసురునిగా ఆయన ప్రదర్శించిన హావభావాలు, డైలాగ్ డెలివరీ ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాత్రలో లీనమై జీవం పోసిన శ్రీనివాస్‌ను కళాభిమానులు, గ్రామస్తులు ప్రత్యేకంగా ప్రశంసించారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా అనేక మంది ప్రేక్షకులు తరలివచ్చి నాటకం తిలకించి, కళాకారులను అభినందించారు. ఉద్యోగి శ్రీనివాస్ విధుల్లోనూ, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణిస్తున్న నేపథ్యంలో పలువురు ప్రజలు ప్రశంసించి, ప్రోత్సహించడం విశేషం.

# అవినీతిని ప్రోత్సహిస్తున్న చైన్ మెన్ పై చర్యలు తీసుకోండి

- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి.కర్ణన్ తో ముప్పిడి
- ఏళ్ల తరబడి పాతుకుపోయిన చైన్ మెన్ లను ట్రాన్స్ఫర్ చేయండి
- సీనియర్ చైన్ మెన్ల పై ఏసీబీ దాడులకు చేయాలి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)అవినీతిని ప్రోత్సహిస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొడుతున్న సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ కోరారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ శనివారం కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి అవినీతి సిబ్బంది,అధికారులపై లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినట్లు చెప్పారు.ముఖ్యంగా సికింద్రాబాద్ జోన్ పరిధిలోని ఉన్న సర్కిల్లో చైన్ మెన్ ల అవినీతి తీవ్రస్థాయికి చేరిందని అదేవిధంగా బేగంపేట్ ,సికింద్రాబాద్ సర్కిల్ లలో అవినీతికి అంతు లేకుండా పోయిందని ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది అవినీతి కారణంగా ఈ రెండు సర్కిల్లో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల వెలుస్తున్నాయని వివరించారు.సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫల్మండి, బౌద్ధ నగర్,మేట్టిగూడ, తార్నాక తో పాటు బేగంపేట్ సర్కిల్ పరిధి లోని బేగంపేట్,రాంగోపాల్ పేట్,మోండా ,బన్సీలాల్ పేట్ డివిజన్ లలో జిహెచ్ఎంసి అనుమతికి మించి అక్రమ నిర్మాణాలు చైన్ మెన్ ల కనుసైగల్లో జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోనేందుకు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాల్సిన చైన్ మెన్ (మున్షి)లు నిర్మాణదారులు(బిల్డర్లు)వద్ద లంచాలు తీసుకుంటూ కోట్లు గడిస్తున్నారు. ఇలా జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొడుతూ వారి సొంత ఆదాయాన్ని పెంచుకుంటున్నారని దీనికి కారణం ఒకే చోట ఏళ్ల తరబడి విధులు నిర్వహించడమేనని కమిషనర్ కు చెప్పినట్లు ముప్పిడి వివరించారు. జిహెచ్ఎంసి పరిధిలో మిత్రులు నిర్వహిస్తున్న చైన్ మెన్ ల పై ఏసీబీ దాడులు చేయాలని ఆయన కోరారు. అవినీతికి కారణమై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఈ చైన్ మెన్లను వెంటనే స్థానచలణం చేయాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు.వెంటనే స్పందించిన కమీషనర్ వారం రోజుల్లో పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు ముప్పిడి చెప్పారు.

# పాలీసెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు

- శ్రీ రాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ : ప్రభాకరా చారి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం,అగ్రహారం శ్రీ రాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 13న జరగబోయే పాలీసెట్-2025 ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న పదవ తరగతి పాసైన విద్యార్థుల కోసం ఉచిత శిక్షణా తరగతులు ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి తెలిపారు. ఈ శిక్షణ మే 5 నుంచి 10వ తేదీ వరకు అగ్రహారంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నారు. ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు డిప్లొమా విద్య సమయంలో స్కాలర్‌షిప్ పొందే అవకాశంతో పాటు హాస్టల్ సీటు పొందడం కూడా సులభమవుతుందని ఆయన తెలిపారు.పాలీసెట్ ద్వారా విద్యార్థులు ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు అగ్రికల్చర్,వెటర్నరీ, హార్టికల్చర్ డిప్లొమాలలో కూడా ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు. తెలంగాణలోని పాలిటెక్నిక్ కళాశాలలలో వివిధ ఇంజినీరింగ్ బ్రాంచులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులు ఈసెట్ ద్వారా నేరుగా రెండవ సంవత్సరంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరవచ్చునని తెలిపారు.ఇది వారికీ ఒక సంవత్సరం ప్రయోజనాన్ని ఇస్తుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామివారి సేవలో... విప్ ఆది



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం,కోనరావుపేట మండలం,మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తో కలసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, అభివృద్ధి పనులను పర్యవేక్షించి, ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## మా రామచంద్రుడికి భాజపా అధ్యక్ష పదవి
# శుభాకాంక్షలు తెలిపిన మిత్రబృందం



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) భాజపా మండల అధ్యక్షునిగా రేపాక రామచంద్రారెడ్డి ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. భాజపా తెలంగాణ రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన లిస్టులో ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షునిగా పదిర గ్రామానికి చెందిన రేపాక రామచంద్రారెడ్డి పేరును ఖరారు చేస్తూ, లిస్టు విడుదల చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం నుంచి 22 మంది అధ్యక్ష పదవి గురించి దరఖాస్తులు పెట్టుకున్నారు. అందులో నుండి రేపాక రామచంద్రారెడ్డికి పదవి వరించింది. గత ప్రభుత్వ పాలనలో ప్రజా శ్రేయస్సు కోసం, రైతుల కోసం తనదైన శైలిలో పోరాడినందుకు సుమారు 22 కేసులు నమోదు అయ్యాయి. మడమ తిప్పకుండా నమ్మిన సిద్ధాంతం కోసం జైలు పాలయ్యాడు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో తనదైన ముద్ర వేసుకున్న నేపథ్యం. 12 సంవత్సరాల నుంచి పార్టీలో వివిధ హోదాల్లో అంకిత భావంతో పనిచేస్తూ తనదైన ముద్ర వేసుకున్నాడు. పార్టీ గుర్తించి పదవి ఇచ్చేందుకు రుణపడి ఉంటానని, సహకరించిన ఎంపీ, రాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా భాజపా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మండల శాఖకు, భాజపా శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

### శుభాకాంక్షలు తెలిపిన మిత్రబృందం

భాజపా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రేపాక రామచంద్రారెడ్డి వెంకటాపూర్ గ్రామంలో పదో తరగతి వరకు చదువుకున్నాడు. పై తరగతులు సిరిసిల్లలో చదువుకున్నాడు. వెంకటాపూర్ గ్రామం తో పాటు చుట్టుపక్కల ఊర్లలో మంచి పరిచయాలు ఉండడం సామ్యుడు, స్నేహశీలి కావడంతో అందరి ఆదరాభిమానాలు పొందాడు. తమ మిత్రుడు మండల భాజపా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల మా రామచంద్రుడే అధ్యక్షుడు అయ్యాడని హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజా సమస్యల కోసం పాటుపడుతూ అందరి ఆదరాభిమానాలు పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# తొమ్మిదవ ప్యాకేజీ పనులను పూర్తి చేయండి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు విజ్ఞప్తి



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) మల్కపేట రిజర్వాయర్ నుండి వచ్చే తొమ్మిదవ ప్యాకేజీ కాలువ పనిని పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ మల్కపేట రిజర్వాయర్ నుండి కుడి కాలువకు నీటిని ప్రారంభించి మాట్లాడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మలక్కపేట రిజర్వాయర్ నుండి కాలువ పనులను పూర్తి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఇదే సమయంలో మొన్నటి వరి పంటకు బాకుర్ పల్లి తండా, రాచర్ల తిమ్మాపూర్, దేవుని గుట్ట తండా, రాజన్నపేట, అల్మాస్పూర్, బుగ్గ రాజేశ్వరి తండా, అక్కపల్లి గ్రామాలకు వరి పంటకు సాగు నీరు అందించి కాపాడినందుకు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపామన్నారు. అంతే కాకుండా సుమారు 1500 ఎకరాలలో వరి పంట కాపాడి రైతులకు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కృషిచేసి నీటిని విడుదల చేసినందుకు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపామన్నారు. కనీసం తిమ్మాపూర్ మైసమ్మ చెరువు సింగసముద్రం వరకు మలక్కపేట రిజర్వాయర్ ద్వారా నీటిని నింపాలని తెలిపామని అన్నారు. వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి కాలువను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టి వర్షాకాలం పంటలకు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్ మిండే శ్రీనివాస్, నాయకులు బండారు బాల్ రెడ్డి, గంట బుచ్చ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ను దర్శించుకున్న రాష్ట్ర సైబర్ క్రైం అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర సైబర్ క్రైమ్ ఆదనవు ఎస్పీ చంద్రకాంత్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేసి, స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## రాజన్8 సేవలో తెలంగాణ హైకోర్టు
# జస్టిస్ మధుసూదన్ రావు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వేములవాడకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావుకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి శ్రీ లక్ష్మీ గణపతి దర్శనం, స్వామివారి దర్శనం, అమ్మవార్ల



వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు అద్దాల మండపంలో ఆశీర్వచన ఏర్పాట్లు చేయగా, ఆలయ అర్చకులు, వేద పండితులు జస్టిస్ మధుసూదన్ కుటుంబ సభ్యులకు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ జస్టిస్ కు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణాధికారి అశోక్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నునుగొండ రాజేందర్, పురాణం వంశీ, మోహన్, గొట్టం గిరిబాబు, తదితరులు ఉన్నారు.

# బోర్డ్ నిధుల తో అభివృద్ధి.

నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లి కార్జున్

23 లక్షల నిధుల తో సి సి రోడ్ పనుల కు శంకుస్థాపన



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ బోర్డ్ పరిధి లోని ఆరో వ వార్డు లోని అమర్ జ్యోతి కాలనీ లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో రూపాయలు 23 లక్షలతో సి సి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ .ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ కార్పొరేటర్ సుచిత్ర పాల్గొన్నారు. అనంతరం బానుక నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ. అమర్ జ్యోతి కాలనీ వాసులందరికీ,

ఈ శుభ సందర్భంలో మీ అందరితో మాట్లాడటం నాకు ఎంతో సంతోషంగా ఉంది. మన కాలనీలో కంటోన్మెంట్ బోర్డు 23 లక్షల నిధులతో సి సి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఈ క్షణం మనందరికీ ఒక మైలురాయి అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ అభివృద్ధి పని ఇప్పుడు కార్యరూపం దాల్చడం మనందరి ఐక్యతకు, కృషికి నిదర్శనమన్నారు. ఈ సి సి రోడ్డు కేవలం రాకపోకల సౌలభ్యాన్ని మాత్రమే కాకుండా, మన కాలనీ రూపురేఖలను కూడా మారుస్తుందన్నారు. దుమ్ము, ధూళి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మన పిల్లలు మరింత భద్రంగా ఆడుకునేందుకు, పెద్దలు ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచేందుకు వీలు కలుగుతుంది. అంతేకాకుండా, మన ఇళ్ల విలువ కూడ పెరుగుతుందన్నారు.

రాబోయే రోజుల్లో మన కాలనీలో మరిన్ని అభివృద్ధి పనులు మన ఎం.పి. ఈటెల రాంజేందర్ సహకారంతో చేపట్టడానికి నేను దృఢ సంకల్పంతో ఉన్నానన్నారు . పారిశుద్ధ్యం భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ వంటి అన్ని రంగాల్లోను మన ప్రాంతాన్ని ఒక ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడానికి మీ అందరి సహకారం నాకు ఎంతో అవసరమన్నారు ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టును సాకారం చేయడంలో క్రృషి ఛేసిన కంటోన్మెంట్ అధికారులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. మీ అందరి సహకారం, ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని నర్మద తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్ , బిజెపి సీనియర్ నాయకులు అజయ్ కుమార్ గౌడ్,సాయి ప్రకాశ్,బాలు,వేణు,అభిలాష్,రవీందర్ రెడ్డి , కాలనీ కి సంబంధించి నారాయణ రెడ్డి ,వెంకట్ రెడ్డి, ప్రసాద్, నరసింహారావు, కుమార్ ,రవి,నరసింహ రెడ్డి, ఇందిరా ,లీల, సరోజ, ఉమాదేవి, విజయలక్ష్మి, స్వరూప,నిర్మల తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఎట్టకేలకి నితిన్ తమ్ముడు రిలీజ్‌పై క్లారిటీ వచ్చేసింది..

నితిన్ ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరించే వారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాలు కూడా మంచి హిట్స్ అయ్యేవి. కాని ఈ మధ్య ఆయన చేసిన ప్రయోగాలు ఫలించడం లేదు. నితిన్ కెరీర్ లో ఫ్లాప్స్ కొత్తేమి కాదు. ఒక దశలో కెరీర్ ముగిసింది అనుకున్న టైమ్ లో ఒక్కసారిగా బౌన్స్ బ్యాక్ అయి మంచి హిట్స్ దక్కించుకున్నాడు. ఇటీవల విడుదలైన 'రాబిన్ హుడ్' చిత్రం మంచి హిట్ దక్కించుకుంటుంది అని అందరు అనుకున్నారు. కాని అది కూడా నిరాశపరిచింది.. ఇప్పుడు ఆయన చేస్తున్న 'తమ్ముడు' సినిమా అంచనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. తమ్ముడు చిత్రాన్ని స్టార్ నిర్మాత దిల్ రాజు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులని తప్పక ఆకట్టుకుంటుందని అంటున్నారు. 'వకీల్ సాబ్'తో మంచి డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తమ్ముడు చిత్రంలో నితిన్, సీనియర్ నటి లయ అక్క పాత్రల్లో కనిపించనున్నారు. కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఓ కీలక యాక్షన్ ఎపిసోడ్ కోసం రెండు కోట్ల రూపాయల బడ్జెట్ వేశారన్న వార్తలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి. ఈ సినిమా రిలీజ్ డేట్ పై కొంత కాలంగా సస్పెన్స్ ఉంది. ఇప్పుడు, అప్పుడు అంటూ వార్తలు తెగ వైరల్ కాగా, అన్ని అనుమానాలకు తెరదించుతూ మూవీ టీమ్ రిలీజ్ డేట్ ను ప్రకటించింది. మూవీ డైరెక్టర్ వేణు శ్రీరామ్ పుట్టిన రోజు సందర్భంగా ఓ స్పెషల్ వీడియో విడుదల చేస్తూ.. జులై 4న రిలీజ్ డేట్ ను ప్రకటించారు. ఈ వీడియోలో సినిమాలో నటించిన లయ, వర్ష బొల్లమ్మ, స్వసిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్ ఇలా ఒక్కొక్కరుగా వచ్చి డైరెక్టర్ వేణుకు బర్త్ డే విషెస్ చెబుతూ కనిపించారు. అలానే మన సినిమా రిలీజ్ డేట్ ఎప్పుడు , ప్రమోషన్లు ఎప్పుడు స్టార్ట్ చేద్దాం అంటూ అందరూ ఒకే ప్రశ్న వేస్తారు. వాళ్ల ప్రశ్నలకు డైరెక్టర్ ఇచ్చే ఎక్స్ ప్రెషన్లు క్రేజీగా ఉన్నాయి. ప్రతి ఒక్కరికి నేను ఇన్ఫార్మ్ చేస్తాను.. అంటూ సస్పెన్స్ క్రియేట్ చేయగా, చివరకు నిర్మాత దిల్ రాజు, శిరీష్ వచ్చి వేణు శ్రీరామ్ బర్త్ డే కేక్ కట్ చేస్తూ జులై 4న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించేస్తారు. వీడియో ఆకట్టుకుంటుంది.

## మణిరత్నం వల్లే నేను మారాను : శింబు



కోలీవుడ్ హీరో శింబు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తమిళంలో స్టార్ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఇతడు.. తన సినిమాలతో పాటు చేష్టలతో ఎప్పుడూ ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తూ ఉంటారు. హీరోయిన్లతో ఎఫైర్లు, దర్శకులు, నిర్మాతలతో గొడవలు వంటి నెగెటివ్ విషయాలతో ఆయన పేరు తరచూ వినిపిస్తూ ఉంటుంది. షూటింగ్‌కు ఆలస్యంగా రావడం, నిర్మాతలను ఇబ్బంది పెట్టడం వంటి ఆరోపణలు ఆయనపై చాలాసార్లు వచ్చాయి. ఒకానొక సమయంలో ఆయనపై నిషేధం విధించాలని కూడా ఫిర్యాదులు వెళ్లాయి. అయితే ఇలాంటి శింబును లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం పూర్తిగా మార్చేశారట. మణిరత్నం దర్శకత్వంలో ఇంతకుముందు 'నవాబ్' సినిమాలో నటించిన శింబు, ప్రస్తుతం కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతున్న 'థగ్ లైఫ్'లో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాల షూటింగ్‌లో శింబు చాలా క్రమశిక్షణగా, సమయానికి హాజరవుతూ నిర్మాతలను ఏమాత్రం ఇబ్బంది పెట్టలేదట. తాజాగా 'థగ్ లైఫ్' ప్రమోషనల్ ఈవెంట్‌లో ఒక విలేకరి ఇదే విషయంపై ప్రశ్నించగా, మణిరత్నం సినిమాకు వచ్చేసరికి అంత మంచి బాలుడిగా ఎలా మారిపోయారని అడిగారు. దీనికి శింబు సమాధానమిస్తూ.. "ఒక సినిమా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగాలంటే అది దర్శకుడి చేతుల్లో ఉంటుంది. మణిరత్నం గారు అంత పెద్ద దర్శకులైనా, అందరికంటే ముందు షూటింగ్‌కు వచ్చేవారు. అది చూసి నేను కూడా క్రమశిక్షణతో మెలిగాను. చాలా మంది దర్శకుల్లా సెట్‌కు వచ్చాక సీన్ ఎలా చేద్దామని ఆయన చర్చించరు. ఏం చేయాలో ముందే పూర్తి స్పష్టతతో వస్తారు. చిన్న కన్ఫ్యూజన్ కూడా ఉండదు. ఏదైనా మార్పు చెప్పాలన్నా, ఏదైనా వివరించాలన్నా మానిటర్ దగ్గర కూర్చుని అరవడం ఉండదు. మనం ఎంత దూరంలో ఉన్నా ఆయనే దగ్గరికి వచ్చి చెబుతారు. మణిరత్నం గారు చాలా సింపుల్‌గా ఉంటారు. ఆయన లాంటి దర్శకులు నా కెరీర్‌లో ఉండి ఉంటే, నేను మరిన్ని సినిమాలు చేసేవాడిని, అభిమానులను సంతోషపెట్టేవాడిని. మణి సార్ నాతో ఎన్ని సినిమాలు చేయమన్నా నేను సిద్ధంగా ఉన్నాను" అని అన్నారు. ప్రస్తుతం శింబు చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## త్రిష బర్త్‌డే.. 'విశ్వంభర' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్



టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీల్లో ఒకటైన విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మువీ నుంచి విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. అయితే ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు త్రిష పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. త్రిష ఇందులో అవని అనే పాత్రలో కనిపించబోతుంది. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించారు. 'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్, విక్రమ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. మరోవైపు, ఈ సినిమా విడుదల తేదీని కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ సింగిల్ విడుదలతో సినిమా ప్రమోషన్స్ ఊపందుకోగా, రిలీజ్ డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ముమైత్ అన్ని కష్టాలు పడిందా.. ఆమె బ్రెయిన్‌లో 9 వైర్సా..!



ఇప్పటికింకా నా వయసు.. అనే పాటతో ఓ ఊపు ఊపేసిన బోల్డ్ బ్యూటీ ముమైత్ ఖాన్. ఈమె స్పెషల్ సాంగ్స్‌తోనే ఎక్కువగా గుర్తింపు తెచ్చుకుంది. తన డ్యాన్స్‌తో దుమ్ము లేపిన ముమైత్ ఖాన్ పలు సినిమాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా నటించి మెప్పించింది. అయితే ఈ అమ్మడు తేజస్వి మదివాడ హోస్ట్ చేస్తున్న 'ఆహా' ప్లాట్ ఫామ్ లో ప్రసారం అయ్యే 'కాకమ్మ కథలు' అనే టాక్ షోకి హాజరైంది. స్టార్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తో కలిసి, ముమైత్ ఖాన్ హాజరు కాగా, ఆ షోకి సంబంధించిన ప్రోమో విడుదలైంది. అందులో ముమైత్ ఖాన్ తన ఆరోగ్య సమస్యల గురించి చెప్పి పెద్ద షాక్ ఇచ్చింది.ఇంట్లో డ్యాన్స్ వేస్తుంటే కాలు స్లిప్ అయి కింద పడ్డాను. దాంతో బ్రెయిన్ లో నరాలు కట్ అయ్యాయి, సర్జరీ అయింది, 15 రోజులు కోమాలో ఉన్నాను, కొంత మెమరీ లాస్ అయింది అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం నా బ్రెయిన్ లో 9 వైర్స్ ఉన్నాయి. నా సర్జరీ అయిన మూడు నెలలకి సూపర్ షో చేయడానికి వచ్చాను. పెద్ద సౌండ్ వచ్చినా తట్టుకోలేను. అలాంటిది స్టంట్స్ చేశాను. నెక్స్ట్ డే నేను పొద్దున్నే లేవలేకపోవడంతో అందరు కంగారు పడ్డారు. ఆసుపత్రికి తీసుకెళ్లారు. నా సర్జరీ తర్వాత డాక్టర్స్ ఏడేళ్లు రెస్ట్ తీసుకోమన్నారు. పని చేయొద్దు అన్నారు. నేను పని చేయకపోతే ఎలా బతకాలి అనుకున్నాను, కానీ తప్పలేదు. మెడిసిన్స్ తీసుకోడం వలన చాలా లావు అయ్యాను, ఫేస్ పాడైపోయింది. ఈ ఫీల్డ్ లో ఫేస్, ఫిట్నెస్ ఇంపార్టెంట్. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత మళ్ళీ నా మీద నేను ఫోకస్ చేసి గతంలో ఉన్నట్టు రెడీ అయి బ్యాక్ ఇచ్చాను. ఇప్పుడు ఒక టీవీ షో చేస్తున్నాను. కొత్త బిజినెస్ మొదలుపెట్టాను అంటూ ఏడేళ్లు తాను పడ్డ కష్టాలని వివరించింది. ముమైత్ తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లోని ఎన్నో చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేసింది. నటిగా పలు చిత్రాలతో మెప్పించినా.. ఆమెకు మాత్రం ఐటెమ్ సాంగ్స్ తోనే మంచి క్రేజ్ వచ్చిందని చెప్పాలి. నటిగా, డ్యాన్సర్ గా ఓవైపు ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు 'జలక్ దిక్లా జా 6', 'బిగ్ బాస్ తెలుగు సీజన్ 1' వంటి తెలుగు రియాలిటీ షోల్లోనూ కనిపించి మెప్పించింది.

## కాంతార 1ని ఆస్కార్‌కి పంపే వ్యూహరచన చేస్తున్న హొంబలే ఫిలిమ్స్

సినీ పరిశ్రమలో ఆస్కార్ అవార్డ్ సాధించడం కోసం మేకర్స్ ఎంతో కృషి చేస్తుంటారు. ఆస్కార్ అవార్డ్ దక్కించుకోవడం ఓ కల. ఈ మధ్య భారతీయ సినిమా గౌరవాన్ని పెంచుతూ ఆర్ఆర్ఆర్ సినిమా ఆస్కార్ వేదికపై నాటు నాటు పాటతో దూసుకెళ్లింది. ఈ ఘనత దక్కించుకున్న తర్వాత సౌత్ మేకర్స్ ఆస్కార్‌ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. సూర్య నటించిన కంగువ టీమ్ కూడా భారీగా కలలుకంది. భారీ అంచనాలతో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల్ని అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆస్కార్ రేస్‌లో నిలిచే స్థాయిలో ఉంటుందనిపించినా ఆఖరిదాకా ట్రావెల్ చేయలేకపోయింది. ఇక కాంతార ఫస్ట్ పార్టుతోనే ఆస్కార్ ట్రై చేస్తే బాగుండేది అని హొంబలే సంస్థ అప్పట్లో ఫీల్ అయిన విషయం. కాకపోతే అది కుదరలేదు కాబట్టి కాంతార చాప్టర్ ఒన్ విషయంలో జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పుడు కాంతార చాప్టర్ ఒన్ కోసం దాదాపు 500 మంది పనిచేస్తున్నారు. అయితే హొంబలే సంస్థ నిర్మిస్తున్న 'కాంతార 1' చిత్రాన్ని ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డుకు చేరేలా వ్యూహరచన చేస్తున్నట్టు చలువే గౌడ అన్నారు. ఇది కన్నడ చిత్ర పరిశ్రమ ప్రపంచ స్థాయిలో ఒక ముఖ్యమైన అడుగు వేసే ప్రయత్నం అంటూ ఆయన చెప్పుకొచ్చారు. ఆస్కార్ అవార్డుకు దరఖాస్తు చేయడం, దాని ప్రచార ప్రక్రియల గురించి అవగాహ లేదు. అందుకే వాటిపై వర్క్‌షాప్‌లు నిర్వహిస్తే ఎక్కువ మంది భారతీయ సినీ దర్శక నిర్మాతలు ప్రపంచవ్యాప్తంగా ముద్ర వేసే అవకాశం ఉంది. అయితే కాంతార 1ని మాత్రం ఆస్కార్‌కి పంపే వ్యూహరచన చేస్తున్నట్టు చలువే గౌడ ముంబైలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ 2025లో ప్రకటన చేశారు. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కాంతార 1' అక్టోబర్ 2న విడుదల కానుంది.కాంతార చిత్రంతో బాక్సాఫీస్‌ని షేక్ చేసి ఆ తర్వాత ఆస్కార్‌పై గురి పెట్టాలనేది టీమ్ ప్లాన్‌గా అర్థమవుతుంది.





## సమ్మర్ క్యాంపు ప్రారంభించిన బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

**క్రీడాకారులు కు ప్రోత్సాహం**



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యూ బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ నెల రోజులపాటు జరిగే వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఆదివారం ప్రారంభమైంది. స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపనప్రతాప్ మాట్లాడుతూ కబ్జాదారుల నుంచి స్థలం స్వాధీనం చేసుకొని అందరి సహకారంతో క్రీడా మైదానంగా అభివృద్ధి చేశామని 1999 నుండి ప్రతియేడు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని చెప్పారు. మడ్ ఫోర్ట్ హాకీ మైదానం స్థలం కూడా ప్రైవేట్ వ్యక్తుల నుంచి కాపాడి క్రీడామైదానముగా అభివృద్ధి చేశామన్నారు. అజిత్ రెడ్డి సీఈఓ గా కొనసాగిన సమయంలో బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ అభివృద్ధికి 45 లక్షల రూపాయలు విడుదలజేయగా ఓ బోర్డు సభ్యుడు అడ్డుకుని క్రీడామైదానం అభివృద్ధి జరగకుండా క్రీడా కారులకు అన్యాయము చేసాడని అన్నారు. బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ మాట్లాడుతూ తాను కూడా చిన్నతనంలో బోయిన్ పల్లి మైదానంలో పలు క్రీడల్లో శిక్షణ పొందానని తన వంతుగా క్రీడ లకు క్రీడాకారులకు అండగా ఉంటానని హామీచ్చారు .నెల రోజులపాటు వాలిబాల్,ఫుట్బాల్, క్రికెట్, బాక్సింగ్, షటిల్ కబడ్డీ, రెజ్లింగ్,రగ్బీ, అథ్లెటిక్స్ లో శిక్షణ అందజేస్తున్నట్లు స్పోర్ట్స్ అసోసిషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుకుమార్ గౌడ్, జైరాజ్, మునిరాజ్, జగదీష్ సత్యనారాయణ,రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్ బండి శ్రీనివాస్, యాదగిరి, కుమార్, మధు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగీరథ మహర్షికి కలెక్టర్ ఘన నివాళి

**జిల్లా సమీకృత కార్యాలయంలో వేడుకలు**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునరావు, కుల సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డబిల్ పూర్, శ్రీరంగవరం గ్రామాలకు శాస్త్రవేత్తలు

**-వానకాలంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు**

**-నేటి నుంచి జూన్ 16 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణ**

**- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ?**

**- అర్చన, మేడ్చల్ వ్యవసాయ శాఖ అధికారిణి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) వానకాలం సాగు పనుల కోసం అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" పేరుతో నేటి నుంచి జూన్ 16 వరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని మేడ్చల్ మండల వ్యవసాయ శాఖ అధికారిని అర్చన తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామాల్లోని రైతు వేదికలు లేదా పంచాయతీ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. రైతులు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలతో ముచ్చటించే అవకాశం ఉంటుంది.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : అర్చన, మేడ్చల్ వ్యవసాయ శాఖ అధికారిణి**

**"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"**

కార్యక్రమం నేడు ఉదయం 8.30 గంటలకు డబిల్ పూర్ గ్రామంలో, 9.30 గంటలకు శ్రీరంగవరం గ్రామంలో నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్తలు వస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి అర్చన సూచించారు. గ్రామం వద్దే శాస్త్రవేత్తల సలహాలు లభించడం వల్ల పంటలపై రైతులకు అనేక సమస్యలు, సందేహాలు పరిష్కారమవుతాయని తెలిపారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..

## సర్వదర్శనానికి 15 గంటల సమయం

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేసవి సెలవుల కారణంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 15 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 84,113వేల మంది భక్తులు దర్శించుకోగా 33,868 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.12 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. తిరుపతి: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శనివారం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగాసీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. ఆలయంలోని ఊంజల మండపంలో అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది.తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులు వంటి 12 రకాల పూలు, ఆరు రకాల ఆకులు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో స్వామి, అమ్మవార్లకు యాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి దాతలు 3 టన్నుల పుష్పాలను విరాళంగా అందించారు.

# నోటీసులు ఇచ్చి కూల్చకుండా సెటిల్మెంట్‌కు పాల్పడుతున్నారా.?

**- కేఎల్ రెడ్డి నగర్ లో భారీ అక్రమ నిర్మాణం**

**- కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల సిబ్బంది అవినీతి లీలలు**

**- కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్యంతోనే జోరుగా అవినీతి అక్రమాలు**

**- ప్రభుత్వ అధికారులకు కాలక్షేపంగా మారిన ఉద్యోగాలు**






కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు సిబ్బంది అక్రమ నిర్మాణాలు చేయించడమే తమ డ్యూటీగా మలుచుకున్నారు. గత కొంతకాలంగా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ విధులు నిర్వహించడం మానేశారని అవినీతి అక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాకు రావాల్సింది వస్తే చాలు అన్నట్లుగా జీతం ప్రభుత్వానిది అవినీతి అధికారుల ది అన్నట్లుగా మారింది పరిస్థితి. అధికారులకు నెల జీతాల కంటే వచ్చే లంచాలే భారీగా ఉన్నాయని అందుకోసమే భారీగా అవినీతి అక్రమాలు కావాలని చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ విధులు నిర్వహించడంలో పూర్తగా విఫలం చెందారు. ఆయన సహకారంతోనే సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తుండడంతో ఇంకేముంది అధికారులకు కాసుల పంట గలగల రాలుతోంది. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కెల్ రెడ్డి నగర్ లో భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పూర్తి నోటీసులు ఇచ్చిన తర్వాత కూల్చివేతలు చేయకుండా లక్షలలో లంచాలు తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులు ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఏసిపి కొన్ని కారణాలవల్ల విధులకు సరిగ్గా హాజరు కాకపోవడం సెక్షన్ ఆఫీసర్ కోర్టు కేసులంటూ బయటకు వెళ్లడం ఇంకేముంది సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాట అక్రమ నిర్మాణాలను సెటిల్మెంట్ చేస్తూ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది జేబులు నింపుకుంటున్నారు. ప్రభుత్వానికి భారీగా నష్టం చేస్తున్న జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ పట్టించుకోకుండా నిమ్మకు నీరెతనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులను, ఇబ్బందిని సస్పెండ్ చేయాలన్న కనీస అవగాహన లేకుండా జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ విధులు ఎలా నిర్వహిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ఉన్నత అధికారులు కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వలననే జిహెచ్ఎంసి అంటేనే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని ప్రభుత్వం సైతం జిహెచ్ఎంసిని గాలికి వదిలీ వేయడంతో అవినీతి రాజ్యమేలుతోంది. ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి కాప్రా సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారో లేక మా వల్ల కాదని వదిలేస్తారో వేచి చూడాలి.

# వైద్యం..! అభివృద్ధే లక్ష్యం..!!

**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- శాత్రాజ్‌పల్లిలో రూ.1.43 కోట్ల విలువైన హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన**

**- వేములవాడలో సుందరీకరణ పనులకు శ్రీకారం**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) ప్రజలకు మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లిలో రూ.1.43 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆది శ్రీనివాస్, "శాత్రాజ్‌పల్లి చైతన్యవంతమైన గ్రామం. ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు మంచి అభివృద్ధికి సహకరించారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం" అని పేర్కొన్నారు. అయితే, 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల గ్రామాలకు పెద్దగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. "ఎవరూ అడగకుండానే నిధులు మంజూరు చేయించాం. సైడ్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.12 లక్షలు కేటాయించాం" అని తెలిపారు.

### విప్ చొరవతోనే ఆసుపత్రి - కలెక్టర్ సందీప్ ఝూ

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ, "విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ వల్లే హెల్త్ సెంటర్ మంజూరైంది. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి" అని అధికారులను ఆదేశించారు.

### వేములవాడలో సుందరీకరణ పనులకు శంకుస్థాపన

వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుండి చెక్‌డ్యామ్ వరకు రూ.80 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ, "మూలవాగు ఎడమ వైపు అభివృద్ధి పనులు చేపట్టడం ఆనందంగా ఉంది. వేములవాడలో ప్రశాంతమైన వాతావరణం సృష్టించేందుకు ఇది ఉపయోగపడుతుంది" అన్నారు.

### రాజన్న ఆలయం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

"రాజన్న ఆలయ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం. ఇప్పటికే పలు సమీక్షలు జరిపాం. శృంగేరి పీఠాధిపతుల సూచనల మేరకు అభివృద్ధి పనులు ప్రారంభించాం. గుడి చెరువులోకి మురుగు నీరు పోకుండా చర్యలు తీసుకుంటున్నాం" అని ఎమ్మెల్యే ఆది తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**- జిల్లాలో సాగునీరు ఇబ్బందులు దూరం చేసేందుకే పనులు**

**- ధాన్యం కొనుగోళ్లు,తూకం తదితర అంశాలపై అన్నదాతలు ఆలోచన చేయాలి**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**

**- హాజరైన జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝూ**

**- మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి నీటి విడుదల**






వేములవాడ,(ప్రశ్న న్యూస్) రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం, మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వార నీటిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు. అనంతరం సభలో విప్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుడి కాలువ కు నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందనుందని విప్ వెల్లడించారు. ప్యాకేజీ లైన్ లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త,సుద్దాల, రామన్నపేట,మంగళపల్లి గ్రామాలకు,అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250 క్యూసెక్కులు విడుదల చేశామని, దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని విప్ ఆది వివరించారు.పదేళ్లుగా పడావు పడ్డ కాలువ పనులను పూర్తి చేసి అందులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని తెలిపారు. రైతులకు సాగునీరు అందించిన లక్ష్యంతో మంత్రులతో మాట్లాడి ఎల్లారెడ్డిపేట వరకు రైతాంగానికి నీటిని విడుదల చేయడం జరిగిందని వివరించారు. ఆరోజు మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, అల్మాస్పూర్ రాజన్నపేట దేవుని గుడి తండా,గొల్లపల్లి బాకృం పల్లి తిమ్మాపూర్ వరకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 5000 ఎకరాలకు సాగు నీరు విడుదల చేయడం జరిగిందని విప్ గుర్తు చేశారు .ఎక్కడ ఇబ్బంది ఉన్నా దాన్ని తీర్చే బాధ్యత తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేసి కాలువ పనులు ప్రారంభం చెసి నీటిని విడుదల చేశామని తెలిపారు. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకు 70 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని మరో 70 ఎకరాలు భూసేకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గత బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని విప్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధనిక పేద తేడా లేకుండా మేనిఫెస్టో లో చెప్పకున్నా సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మల్కపేట రామాలయం వరకు రూ. 90 లక్షలతో సీసీ రోడు నిర్మాణం చేపట్టడం జరిగిందని, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని విప్ తెలిపారు.

**- ధాన్యం కొనుగోలు పై ఆందోళన చేసిన వారు తెలుసుకోవాలి...**

ఇటీవల కొందరు వరి ధాన్యం కొనుగోలు పై ఆందోళనలు చేశారని, వారు ఒక విషయం తెలుసుకోవాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాలో యాసంగి మే 01 నాటికి 2021-22 లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని, 2022-23 లో 9 వేల 424 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2023-24 లో 67 వేల 520 మెట్రిప్ టన్నులు,ఈ సీజన్లో ఈ ఏడాది నిన్నటి వరకు 72 వేల 484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఒక రైతుతో మాట్లాడితే గతంలో ఏ విధంగా మోసం చేశారో చెప్పారని వివరించారు.తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేసి సంచికి 44 కిలోలు జోకీ రైతులను నిలువునా ముంచారని విమర్శించారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకున్నా రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని ఇంటర్మీడియట్ గోదాములు పెట్టి వడ్లను దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు.

**- ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం**

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో రూ.600 కోట్లు బ్యాంకు లింకేజి చేయడం జరిగిందన్నారు.కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.ఇప్పటికే రూ. 30 లక్షలతో ఎలక్ట్రిక్ బస్సు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బంది పడ్డారని వాటిని పరిష్కరించేందుకే భూ భారతి చట్టం అమలు చేయనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య,రొండి రాజు,చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ ప్రభాకర్ ,జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి,ఈ ఈ కిషోర్, డీఈలు సత్యనారాయణ,వినోద్, శ్రీనివాస్ నీటిపారుదల శాఖ అధికారులు, డి ఆర్ డి ఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపార్టుమెంటల్ ఎగ్జామ్‌పై లీకేజ్ అనుమానాలు..?

- మళ్లీ పరీక్ష నిర్వహించాలంటూ డిమాండ్
- అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలి



కరీంనగర్(ప్రశ్న న్యూస్) టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల కోసం గత ఏప్రిల్ 27న కరీంనగర్ లోని వాణీ నికేతన్ హై స్కూల్లో నిర్వహించిన ఆర్టీసీ డిపార్టుమెంటల్ పరీక్ష (పిడి & ఏడి) పై వివాదం చెలరేగింది. కరీంనగర్ రీజియన్ పరిధిలోని 11 డిపోల నుంచి సుమారు 600-700 మంది ఉద్యోగులు ఈ పరీక్షకు హాజరయ్యారు. అయితే ఈ పరీక్ష ఫలితాలను కేవలం 5 రోజుల్లో - మే 1న విడుదల చేయడంపై కొందరు అభ్యర్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా 7 నుంచి 10 రోజులు పట్టే సమయాన్ని దాటకుండా ఇలా త్వరితగతిన ఫలితాలు విడుదలవడం వెనుక పలు అనుచిత చర్యలు ఉన్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరీక్ష గ్రూప్ పరీక్షల స్థాయిలో ఉండగా,అధిక సంఖ్యలో అభ్యర్థులు అర్హత సాధించడం, పరీక్ష ప్రశ్నాపత్రం ముందే లీక్ అయిందన్న అనుమానాలను బలపరుస్తున్నాయి.

పేపర్ లీకేజీ వెనుక ఆర్టీసీ ఉన్నతాధికారుల హస్తం ఉందని, వారి అండదండలతోనే వ్యవహారం నడిచిందని కొందరు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సదరు పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్లు ముమ్మరమయ్యాయి.రాష్ట్ర ఉన్నత అధికారుల స్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి నిజాలు వెలికి తీయాలని కొందరు పరీక్ష రాసిన కొందరు ఉద్యోగులు కోరుతున్నారు. అధికారులు భారీగా అవినీతికి పాల్పడి బ్యాక్ డోర్ లో ప్రశ్నాపత్రం లీక్ చేయడం జరిగిందని దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపించి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులు, సిబ్బందిపై వెంటనే తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.

## మురుగు నీటి సమస్య అధికారులకు ప్రజా ప్రతినిధులకు కనిపియ్యడం లేదా : ఎర్రం శ్రీనివాస్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ లో రామంతపూర్ నుండి ఉప్పల్ వెళ్లే ప్రధాన రహదారి మోడ్రన్ బేకరీ వద్ద కొన్ని నెలలుగా డ్రైనేజీ మురుగు నీరు రోడ్డు పై చేరి వాహనదారులకు, బాటసారులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఈ మార్గం నందు మురుగునీరు రోడ్డు పై భారీగా చేరి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్య పాలకులకు అధికారులకు తెలిసిన ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజావాణి సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ అన్నారు. మురుగు నీటిలో నిత్యం నడవడంతో ప్రజలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదని వరంగల్ హైవేకు వెళ్లే వాహనాలు ఈ దారి గుండా రోజు వెళ్తాయని ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాదులో విదేశీయులని గుర్తించి పంపించేయండి

### బిజెపి పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ భాస్కర్ గిరి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తరువాత దేశ భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో యావత్ భారతదేశంలో చేపడుతున్నటువంటి తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో ఉగ్రవాదులు పాకిస్థాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాలు, మయన్మార్ కు చెందిన పౌరులు సికింద్రాబాద్ లో చాలా మంది అక్రమంగా నివాసిస్తున్నారని, వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ఎ.యస్.భాస్కర్ గిరి, జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ తో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.

గాలింపు చర్యలు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తీవ్రతరం చేయాలని పోలీసు కమిషనర్ తో పాటు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కేంద్రమంత్రి మాట్లాడుతూ గడవతీరిన విదేశీయులను వెంటనే భారతదేశం నుండి పంపించి వేస్తామని ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు స్థానికులు భయపడకుండా అధికారులకు సహకరించాలని ధైర్యం చెప్పారు. పూర్తిస్థాయిలో పోలీసులు తనిఖీలు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూడాలన్నారు.

## మీరు కోరుకున్నది జరుగుతుంది

### - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భరోసా



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పై ప్రతీకారం కోరుకుంటున్న తరుణంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు ఏది ఆకాంక్షిస్తున్నారో అది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కచ్చితంగా జరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ భరోసా ఇచ్చారు. భారత్ వైపు వక్ర దృష్టి సారించే వారికి సైన్యంతో కలిసి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "రక్షణ మంత్రిగా, మన సైనికులతో కలిసి పనిచేస్తూ దేశ సరిహద్దులను కాపాడటం నా బాధ్యత. అలాగే, మన దేశం వైపు దుష్ట ఆలోచనలతో చూసే వారికి సాయుధ బలగాలతో కలిసి తగిన జవాబివ్వడం కూడా నా బాధ్యతే" అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, ఆయన దృఢ సంకల్పం, నిర్ణయాలు తీసుకునే విధానం ప్రజలందరికీ సుపరిచితమేనని, ప్రజల మనోభావాలకు అనుగుణంగానే చర్యలు ఉంటాయని ఆయన పరోక్షంగా సూచించారు. పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు సరిహద్దు ఆవలి నుంచి సంబంధాలున్నాయని భారత్ ఇప్పటికే ఆరోపించింది. ఈ నేపథ్యంలో పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేయడం, సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టింది. గత కొద్ది రోజులుగా నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ దళాలు అనేకసార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించగా, భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ప్రస్తుత పరిస్థితుల్లో రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలు, భవిష్యత్తులో భారత్ వైఖరి ఎలా ఉండబోతుందనే దానికి సంకేతంగా నిలుస్తున్నాయి.

# వరి కొనుగోలు కేంద్రం వద్ద లారీ డ్రైవర్ హల్ చల్

- రైతులను మోసం చేస్తున్న లారీ డ్రైవర్లు - కాంట రెండు రూపాయలు ఇస్తేనే ట్రక్ షీట్ తీసుకువెళ్తాం అంటున్న లారీ డ్రైవర్లు
- సొసైటీ ద్వారా హమాలి కంట కి 16 రూపాయలు కావాలంటూ డిమాండ్.
- అదనంగా డబ్బులు లారీ డ్రైవర్లకు ఇవ్వాల్సిందేనా.?
- సొసైటీ సీఈవో చెప్పారంటు లారీ డ్రైవర్ కొనుగోలు కేంద్రాల వద్ద హంగామా
- రైతుల పట్ల చిన్నచూపుతో వ్యవహరించిన లారీ డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని రైతులు విన్నపం





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని ఒన్నాజి పేట్ సొసైటీ వాడి కొనుగోలు కేంద్రంలో అర్ధరాత్రి లారీ డ్రైవర్ హంగామా సృష్టించారు. తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు పై కట్టుదిట్టమైన చర్యలు కడతా కటింగ్ లేకుండానే తీసుకుంటామని వారు అంత మంచి పాలన చేస్తుంటే రైతులు పండించిన పంటకు ఒక ప్రక్క గిట్టుబాటు ధరను అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలనుకోవడాని కి ప్రభుత్వమే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి కొనుగోలు చేస్తుంటే మరో ప్రక్క రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద ఎవరు పడితే వారు వాళ్ళ తోచిన రీతిలో అనేక రకాలుగా మోసం చేస్తున్నారు. రక్తం దారపోసి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టి ఎపుడు కాంట అవుతుందో.? అని పడి గాపులు కాస్తుంటే, చెడగోట్ల వానతో రైతన్నలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని గిట్టు బాటు ధరకోసం ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉండగా రైతులను దోచుకోవడానికి లారీ డ్రైవర్లు సంచికి రెండు రూపాయలు ఇవ్వాలంటూ లేదంటే వడ్లు ఏమైనా మాకు సంబంధం లేదంటూ రైతులను భయందోళనకు గురిచేస్తున్నారు. సంచికి రెండు, మూడు రూపాయలు ఎక్కువగా చెల్లిస్తే ట్రక్ షీట్ తీసుకుంటానని లేదంటే మీ దిక్కున్న చోట చెప్పుకోమని కొనుగోలు కేంద్రాల వద్ద లారీ డ్రైవర్లు బెదిరింపులకు పాల్పడడం గమనార్హం. సొసైటీ కి సంచికి 16 రూపాయలు హామీలీ ఇస్తున్న మరో రెండు,మూడు రూపాయలు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. లారీ డ్రైవర్ల వెనుక ఎవరి హస్తం ఉందోనని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకప్పుడు రైస్ మిల్ ఓనర్లే కడుత పేరుతో కట్ చేస్తుంటే ఇప్పుడేమో లారీ డ్రైవర్లు ఒకవైపు పండించిన వరి ధాన్యాలు కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ఆరబెట్టుకొని సంచులను తరలించడానికి లారీల కొరత అంటూ రైతులకు మరింత నష్టం జరుగుతున్న రైతులపై అధికారులకు కనికరం లేకుండా లారీ డ్రైవర్ ఇష్టానుసారంగా వ్యవహరించడం పై రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అలసిపోయిన రైతన్నలు నిద్రిస్తున్న సమయంలో,నిద్రలో ఉన్న రైతన్నలను నిద్రలేపి లారీ డ్రైవర్లు రాత్రుల్లో తమ సంచులను గోదాములకు తరలించాలంటే కచ్చితంగా కాంటాకు రెండు రూపాయలు ఎక్కువగా చెల్లించాల్సిందేనని అంటూ లేదంటే ట్రక్ షీట్ ఇక్కడే విడిచిపెట్టి పోతనంటూ సొసైటీ సీఈవో సంచికి రెండు,మూడు రూపాయలు ఎక్కువగా ఇప్పిస్తామని అనడంతో రైతులు కంగు తింటున్నారు. చేసేదేమీ లేక లారీ డ్రైవర్ మాటలకు రైతన్నలు ధాన్యపు సంచులను వెనువెంటనే తరలించుటకు 200 రూపాయలు ఇస్తామని చేప్తే రైతులపై వ్యంగ్యంగా నవ్వుతూ.అక్కడే కొనుగోలు కేంద్రాలను నిర్వహించే నిర్వాహకులు లారీ డ్రైవర్ కు ఎంత చెప్పిన వినిపించుకోకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహకులపై,రైతులపై అహంకార ధోరణితో ప్రవర్తించిన తీరును సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీ డ్రైవర్లు, దళారీలు, అధికారులు ఇలా రైతులను దోచుకోవడంతో అయోమయంగా మారింది రైతుల పరిస్థితి. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# ఆలయం కూల్చివేత ఆక్రమం

- హైకోర్టును ఆశ్రయించిన తెలంగాణ రాష్ట్ర దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగిళ్ల శ్రీనివాస్
- నిధుల కోసమే దేవాలయం కూల్చేశారని స్థానికుల గుసగుసలు
- ఫిర్యాదులు చేసిన స్పందించని ఎండోమెంట్, రెవెన్యూ అధికారులు
- అర్ధరాత్రి కూల్చివేత వెనక అధికారుల, నాయకుల హస్తం - కూల్చడానికి అనుమతి లేదు, కట్టడానికి అనుమతి లేదు నిద్రపోతున్న మున్సిపల్ అధికారులు





సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్, ఆవుల మంద లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని కూల్చివేయడం నిబంధనలకు విరుద్ధమని దీనిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగిళ్ల శ్రీనివాస్ హైకోర్టును ఆశ్రయించారు. నిజాం కాలం నాటి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం ఎండోమెంట్ పరిధిలో లేకపోవడంతో అక్రమంగా మూడు ఇల్లీగల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని కొంత మంది స్వలాభం కోసం అతి పురాతన దేవాలయమును కూల్చివేయడంపై భక్తులు మండిపడుతున్నారు. కూల్చివేత సమయంలో మున్సిపల్ అధికారుల అనుమతి కావాలి అదేవిధంగా నిర్మాణానికి కూడా మున్సిపల్ అధికారుల అనుమతి కావాలి ఇలాంటి అనుమతులు లేకుండా ఇల్లీగల్గా నిర్మించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పురాతన దేవాలయాలను కూల్చివేయాలంటే ఎండోమెంట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారుల సమక్షంలో కూల్చివేయాలని కానీ రాత్రికి రాత్రే కూల్చివేయడం వెనుక భారీ కుట్ర దాగుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ దేవాలయంలో భారీగా నిధులు ఉన్నట్లు గతంలో ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు రాత్రికి రాత్రే ఏ అధికారులు లేకుండా కూల్చివేతలు చేయడం వెనుక ఏదో కుట్ర జరిగిందని దీని వెనుక కొంతమంది నాయకుల హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి చారిత్రాత్మక ఆలయాలు, బురుజు గోడలు వంటి వాటిని కూల్చేముందు తప్పకుండా పురావస్తు శాఖ, ఎండోమెంట్, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల, స్థానిక పోలీసు ల సమక్షంలో కూల్చివేతలు జరగాలి కానీ అలా కాకుండా రాత్రి సమయంలో కూల్చివేయడం జరిగిందని నిధులు తీసినట్లు స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఈ విషయం ఎండోమెంట్, రెవిన్యూ, మున్సిపల్ అధికారుల దృష్టికి స్థానికులు తీసుకువెళ్లిన ఇప్పటివరకు స్పందించడం లేదంటే వాళ్ల హస్తం ఉందని స్థానికులు మండిపడుతున్నారు. తిలపాపం తలాపిడికెడు అన్నట్లు ఈ ఆలయం కూల్చివేత వెనుక భారీ కుట్ర దాగుందని దానితో అందరూ మౌనంగా ఉన్నారని అందరి సహకారంతోనే లోలో పల కూల్చివేతలు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో పూర్తి వివరాలు వెల్లడించాలని నాగిళ్ల శ్రీనివాస్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కూల్చివేతల అంతరార్థం ఏమిటో త్వరలో పూర్తి వివరాలతో కథనం..

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588